స్థాపితము 1926 రిజిష్టర్ నెం ఎ.92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం,ఏ

సంపుటి: 14 సంచిక: 206 :: హైదరాబాద్, సోమవారము 7 - 8 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101484

పాకిస్తాన్ భూభాగంలో ఆర్. ఎ. ఎఫ్ విమాన పతనం

కలకత్తా, ఆగస్టు 6: సింగపూర్ కై బయలుదేరి జాడతెలియకుండా పోయిందని భావించబడుచున్న ఆర్. ఎ. ఎఫ్. విమానం "జావెలిన్" కలకత్తాకు 100 మైళ్ళ మేరలో పాకిస్తాన్ భూభాగంలో కూలిపోయి నట్లు ఇచ్చటి విమాన కేంద్ర అధికారులు తెలిపారు. ఈవిమానం మొన్న ఇంగ్లాండునుండి సింగపూర్ కు వెళుతూ యిచటికి వచ్చిన 8 ఆర్.ఎ.ఎఫ్ జావెలిన్ విమానాల్లో ఒకటి. 8 విమానాల్లో 5 నిన్న ఉదయం సింగపూర్ కు బయలుదేరాయి. కాని అందు ఒకటి యంత్రము క్రమంగా పనిచేయనందున తప్పిపోయిందని యిచటికి సమాచారమందియుండెను. ఇందు ఒక పైలెట్ నిగ్గురు ఒక నావిగేటర్ మాత్రమే యుండిరి.

ఢిల్లీలో 20మంది సంఘవిద్రోహులఅరెస్టు

25వేల విలువగల నల్లమందు పోలీస్ స్వాధీనం

న్యూఢిల్లీ, ఆగస్టు 6

పొరుగు రాష్ట్రాలనుండి మత్తు పదార్థాలను దొంగతనముగా దిగుమతి చేయుటలో నిమగ్నులైన 20 మంది సంఘ విద్రోహులను గత రెండు రోజుల్లో ఢిల్లీపోలీసు అరెస్టుచేసింది. అరెస్టులు చాలామట్టుకు ఢిల్లీలైల్వేస్టేషన్‌లో జరిగినవి. రు. 25,000 విలువగల నల్లమందు కూడ పోలీసు స్వాధీన పరచుకున్నది.

కర్నూలుగవర్నమెంటు ప్రెస్‌లో రెండవ షిఫ్టు

రాష్ట్ర పరిశ్రమల డిప్యూటీ సెక్రటరీచే ప్రారంభోత్సవం

కర్నూలు, ఆగస్టు 6

కర్నూలులోని గవర్నమెంట్ ప్రెస్‌కు సంబంధించిన రెండవ షిఫ్టుకు యీ నెల 4 న రాష్ట్ర పరిశ్రమల శాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీ ఎస్. కె. సేన్, ఐ. ఏ. ఎస్. ప్రారంభోత్సవం చేస్తూ యీ ఏర్పాటువల్ల సంస్థలో మరో 2 వందల మంది పనివారికి ఉపాధి కల్పించబడగలదన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ జి. నారాయణచెట్టి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శ్రీ సేన్ చేసిన ప్రసంగంలో గవర్నమెంటు ప్రెస్ సిబ్బంది సంఘం అందచేసిన మెమొరాండాన్ని ప్రస్తావించి ప్రభుత్వం పనివారి సమస్యలను పరిశీలించగలదని ప్రభుత్వంతో సిబ్బంది పని విషయంలో సహకార మంద చేయుటకు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ శ్రీ నారాయణచెట్టి చేసిన అధ్యక్ష ప్రసంగంలో యీ ప్రెస్‌లో రెండవ షిఫ్టు ఏర్పాటు చేయుటవల్ల యెక్కువ పని జరగటానికి వీలేర్పడగలదనిచెప్పి ప్రెస్ విషయంలో యెక్కువగా శ్రద్ధతీసుకొని కృషిచేసిన యిక్కడి గవర్నమెంటు ప్రెస్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వి. ఎస్. రామస్వామిని అభినందించారు. ప్రింటింగ్ శాఖ డైరెక్టర్ సయ్యద్ గులాం రసూల్ అతిథులకు స్వాగతం చెప్పారు. ప్రెస్‌ప్రత్యేకోద్యోగి ఆర్. సిద్దికి వందన సమర్పణ చేశారు.

ఈ సందర్భంలో గవర్నమెంట్ ప్రెస్ సిబ్బంది సంఘం తరపున సంస్థ అధ్యక్షులు శ్రీ వి. ప్రకాశం ప్రభుత్వానికి అందచేసిన మెమొరాండములో ప్రస్తుతంతో యిస్తున్న వరుమానములో 30 శాతము షిఫ్టు అలవెన్సుగా మంజూరు చేయాలని పారిశ్రామిక గృహ పథకము క్రింద నిబ్బందికి గృహవసతి కల్పించాలని, ఉద్యోగాలను క్రమబద్ధంచేసి నాటినుంచి కార్మికుల ఉద్యోగాలను భాయంచేసి 1954-1956 నుంచి రావలసిన యింక్రిమెంట్లు బకాయాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని సిబ్బంది కోరింది. కొత్తగా యేర్పాటుచేసిన రెండవ షిఫ్టు కారణంగా యీ ప్రెస్‌లో యికముందు (పాతవారితో కలుపుకొని) మొత్తం 4 వందల మంది కార్మికులు పనిచేస్తారని తెలుస్తున్నది. —

వియత్నాంకు అమెరికా తక్షణ సహాయం

ప్రెసిడెంటు కెన్నెడీచే నివేదిక పరిశీలన

వాషింగ్టన్, ఆగస్టు 6

వియత్నాం రిపబ్లిక్‌కు అమెరికా అత్యంత సహాయం చేయడానికి వీలుగా తయారించబడిన ఒక నివేదికను ప్రెసిడెంటు కెన్నెడీ "అత్యవసరంగా, జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు".

విదేశాంగశాఖ ప్రెస్ ఆఫీసరు లింకన్ వైటు బుధవారం నాడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, నివేదికలోని వివరాలు రహస్యాలని, అయినా ఆ సలు సైనికుల యొక్క, హోంగార్డుల యొక్క సైనిక శక్తిని ఇనుమడింపచేయడానికి కావలసిన చర్యలు తీసుకొనడము, కమ్యూనిస్టు గెరిల్లాలను గట్టిగా ఎదుర్కోగలిగేటందుకై వియత్నాం సైనికులకు శిక్షణ యివ్వడం మీద సైనిక వ్యవస్థ నిర్మాణములో మార్పులమీద హెచ్చు శ్రద్ధ వహించడము సాంఘిక సంక్షేమం, విద్య, ఆర్థికాభివృద్ధి, కమ్యూనికేషన్ల విషయములో సంపూర్ణ చర్యలు తీసుకొనడము, దానిలోనిఅంశాలనిచెప్పారు.

ఒకేసారి నలుగురు శిశువులనుప్రసవించిన తల్లి

జైపూర్, ఆగస్టు 6

రాజస్తాన్ సరిహద్దు టౌన్ బార్మర్ కు 88 మైళ్ళమేరలోగల సివాని గ్రామములో ఒక యువతి 4 గురు శిశువులను ప్రసవించిందని యిచటి కందిన సమాచారంవల్ల తెలిసింది.

4 గురు శిశువుల్లో ఇద్దరు బాలికలు వారిలో ఒక బాలిక జన్మించిన 24 గంటల్లో మరణించింది. మిగతా ముగ్గురు శిశువులు, తల్లి క్షేమంగా యున్నారని అసమాచారంలోయుంది

రష్యాచే రోదసిలోనికి రెండవ మానవుని ప్రయోగం

24 గంటలు రోదసిలో ఉనికి, దాదాపు 17 మార్లు భూప్రదక్షిణ

భారతదేశంలోని పోర్చుగీస్ లంకలు

సత్వర విముక్తికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని శ్రీమతి అరుణా ఆసఫలీ

బొంబాయి, ఆగస్టు 6

పోర్చుగీసు ప్రభుత్వాధీనములో వున్న గోవా, డయ్యూ, డామన్ ప్రాంతాల విమోచనోద్యమ సమితి అధ్యక్షురాలు శ్రీమతి అరుణా ఆసఫలీ నిన్న సాయంత్రం వాపి నగరములో ప్రసంగిస్తూ భారతదేశము స్వతంత్ర దేశంగా రూపొంది 14 యేండ్లు అయినదని, యింతవరకు యీ ప్రాంతాలు పరాయి దేశ పాలనలోనే వున్నాయనీ, వీటికి స్వతంత్రం లభింపచేయుటకై భారత ప్రభుత్వం చర్య తీసుకోవలసిన సమయము ఆసన్నమైందన్నారు.

ఈ సంవత్సరం పూర్తి అయ్యేలోపల యీ ప్రాంతాలకు విముక్తి కలిగించేందుకై కేంద్ర ప్రభుత్వము యెలాంటి చర్య తీసుకొనని పక్షములో యీ వ్యవహారంలో ఉక్కుపాదం కలిగించుకొనుటకు ప్రభుత్వం తమకు పూర్తి అవకాశమివ్వాలని ఆమె చెప్పారు.

డామన్ ప్రాంత సరిహద్దులలోని వాపి నగరంలో శ్రీమతి అరుణా ఆసఫలీ ఉపన్యసించిన నిన్నటి బహిరంగ సభకు వేలాది ప్రజలు హాజరు అయినారు.

సభకు ముందు శ్రీమతి అరుణా ఆసఫలీ శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ యం. పి. తో కలసి డామన్ సరిహద్దు ప్రాంతాలను సందర్శించి, ఆ ప్రాంతములో నిర్వహించబడే దొంగవస్తువుల రవాణా వ్యాపారాన్ని, సంఘ విద్రోహశక్తుల చర్యలను తొలగించుటకై జరిగే కృషికి సాయపడాలని సంఘ సేవకులకు ఆమె సలహా యిచ్చారు.

ఇండియాపట్ల కెన్నెడీ ప్రభుత్వ విధానం

మారబోదని ఛాగ్లా స్పష్టీకరణ

బొంబాయి, ఆగస్టు 6

అంతర్జాతీయ వ్యవహారాలలో భారతదేశం ప్రముఖపాత్ర వహించగలదని కెన్నెడీ ప్రభుత్వం గుర్తించిందిగనుక యెవరెన్ని విధాల భారతదేశాన్ని దూరంబట్టినా దానిపట్ల అమెరికా విధానం మారబోదని అమెరికాలోని మాజీ భారతీయ రాయబారి శ్రీ ఎమ్. సి. ఛాగ్లానిన్నిచటఅన్నారు.

ఇంటర్నేషనల్ ఫోరమ్ యేర్పాటు చేసినవిందులో "అంతర్జాతీయసమస్యల పట్ల కెన్నెడీ ప్రభుత్వ విధానము" అనునంశంపై ప్రసంగిస్తూ యీ మధ్యపాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ అమెరికాను దర్శించునప్రస్తావించి పై విధంగా చెప్పారు.

కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ సమావేశాని కధ్యక్షత వహించారు.

భారత దేశం ప్రపంచ శాంతిని పరిరక్షించగలదని అమెరికా దేశీయులు యిపుడు గమనించి గురుతర బాధ్యత నది వహించాలని కోరుచున్నారు. ఈ రెండు (భారత దేశం, అమెరికా) ప్రజాస్వామ్య దేశాలు చేతులు కలిపి శాంతిని స్థాపించుటకే గాక యీ దేశములో దారిద్ర్యమును గూడ నిర్మూలించలిగలవు అన్నారు శ్రీ ఛాగ్లా.

భారీవిద్యుత్పరికరాల కర్మాగారం

పూర్తి ప్రాజెక్టును హైదరాబాద్‌లోనే నెలకొల్పే అవకాశం

హైదరాబాదు, ఆగస్టు 6

రు. 40 కోట్లతో నిర్మించబడే భారీ విద్యుత్ పరికరాల కర్మాగార స్థాపన విషయమై కేంద్రంనుండి రాష్ట్రప్రభుత్వానికి ఇంతవరకు ఎట్టి సమాధానం లభించలేదు.

ఈ కర్మాగారం రెండు భాగాలుగా విడదీయబడి రెండు రాష్ట్రాల్లో ఏర్పరచబడేబదులు పూర్తిగా హైద్రాబాద్‌లోనే స్థాపించబడే అవకాశం ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు సూచించారు.

కేంద్ర ప్రభుత్వం నియమించిన అధికార కమిటీ ఈ ప్రాజెక్టును ఖిలీదీయకుండా హైద్రాబాద్‌లోనే ఏర్పరచాలని సిఫారసు చేయగా టెక్నాంకేతిక కమిటీ దీనిని రెండుయూనిట్లుగా చేయవచ్చునన్న అభిప్రాయాన్నిచ్చింది. టర్బయిన్ యూనిట్‌ను ఏర్పరచడానికి హైద్రాబాద్ నగరం ఒక్కటే అనుకూల నగరమని, బాయిలర్స్ సెక్షన్‌ను ఇక్కడ ఏర్పరచవచ్చునని ఈ కమిటీ పేర్కొన్నదట.

రష్యాను ప్రతిఘటించుటకు సమష్టి సైనిక చర్య

4 పశ్చిమదేశాల విదేశీయాంగ మంత్రుల పరిశీలన

ప్యారిస్, ఆగస్టు 6

బెర్లిన్ నుండి పశ్చిమ దేశాలను వెళ్ళగొట్టేందుకై రష్యా ప్రయత్నించినచో, సమష్టి సైనిక చర్య తీసుకొను విషయమై బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, పశ్చిమజర్మనీ విదేశీయాంగ మంత్రులు నిన్నటి సమావేశంలో పరిశీలించారు.

బెర్లిన్ విషయంలో తూర్పు, పశ్చిమ దేశాలమధ్య అంగీకారము కుదురుటకు అవకాశమున్నట్లు కనిపించుటలేదని, రష్యా మొన్న ప్రచురించిన ప్రకటన యీ విషయాన్ని కొంతవరకు ధ్రువపరుస్తుంది. అయినా కృశ్చేవ్ తన తుది నిర్ణయం ప్రకటించనందున కొంత ఆశలేకపోలేదు.

నిన్నటి సమావేశంలో నల్గురు పశ్చిమ దేశాల మంత్రులు బెర్లిన్, తూర్పు జర్మనీ పరిస్థితినిగూర్చి చర్చించుట జరిగింది. ఇంటర్ సెక్టార్ ట్రావెల్‌పై నిర్బంధాలు, తూర్పు బెర్లిన్‌లో నివసిస్తూ పశ్చిమ బెర్లిన్‌లో పని చేయువారికి కల్గించిన అవాంతరాలు ప్రత్యేకంగా చర్చింపబడినవని ఒక ప్రతినిధి తెలిపాడు. నేటి సమావేశంలో రష్యా మొన్న ప్రచురించిన ప్రకటనపై చర్చ జరుగవచ్చునని కూడ ఆయన సూచించాడు.

అఖిలభారత మురల్ పెయింటింగ్స్ డిజైన్ల ప్రదర్శన

నేడే ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైద్రాబాద్, ఆగస్టు 6

అఖిలభారత మురల్ పెయింటింగ్ (గోడలపైవేసే చిత్రాల) పోటీకి వచ్చిన డిజైన్ల ప్రదర్శనకు ప్రారంభోత్సవం, ఈ పోటీలో గెలిచినవారికి బహుమతుల పంపకం ఆగస్టు 7 వ తేదీ సాయంత్రం 6 గంటలకు పబ్లిక్ గార్డెన్స్‌లోని అజంతా పెవిలియన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యచే జరుపబడుతుంది.

ఆంధ్రప్రదేశ్ టాగూర్ సెంటినరీ కమిటీ హైద్రాబాద్‌లో నిర్మించబడిన రవీంద్రభారతి థియేటర్‌ను అలంకరించే నిమిత్తం రవీంద్రుని జీవితం మరియు రచనల ఆధారంగా చేయబడిన చిత్రాల డిజైన్లను దేశపు అన్ని ప్రాంతాల చిత్రకారులనుండి ఆహ్వానించినది. ప్రస్తుతపు పోటీకి వచ్చిన నలుబదిటిలో సెలక్షన్ కమిటీ రెంటిని ఎంపికచేసి ఖరీదు చేయగలదు. రవీంద్ర థియేటర్‌లోని రెండు గోడలపై 6+8 అడుగుల స్థలంలో ఈ చిత్రాలు వేయబడుతవి. అఖిలభారత ప్రాతిపదికపై నిర్వహించిన ఈ పోటీలో శ్రీ వి. టి. రెడ్డి, భగవాన్ కపూర్‌గారలు వేసిన డిజైన్‌లు రు. 15 వందల చొప్పున శ్రీయుతులు వినోద్ షా సుభేన్ గంగూలి శ్రీమతి కమలామిత్తల్ వేసిన డిజైన్‌లు రు. 500 చొప్పున బహుమతులు గెల్చుకున్నవి.

ఈ ప్రదర్శన ఈ నెల 8 నుండి 12 వరకు సాయంత్రం 5 గంటలనుండి 8 గంటలు ప్రజలు తిలకించవచ్చును.

(స్వ. వి)

రెండవ రోదసి నావికుడు మేజర్ టిటోవ్ నేటి మధ్యాహ్నం భూమిపై దిగగలడట

మాస్కో, ఆగస్టు 6

రష్యా నేడు రెండవ రోదసి నౌక "వోస్టోక్"ను ప్రయోగించినది. భూమిచుట్టూ పరిభ్రమించే ఈ నౌకలో మేజర్ టిటోవ్ జర్మన్ స్టెపానోవిచ్ పంపబడినాడని మాస్కో రేడియో ప్రకటించింది.

4731 కిలోగ్రామ్‌ల బరువుగల ఈరోదసినౌకనుండి పైలెట్ మేజర్ టిటో భూమితో ద్వివిధమైన రేడియో సంబంధాల కల్గిఉన్నాడని మాస్కో టైమ్ ప్రకారం ఉదయం 9 గంటలకు (భారత కాలమానం 11-30) ఇది రోదసిలోనికి పంపబడినదని తెలియపరచబడుతున్నది.

ఈ నౌకలోని యంత్ర సామగ్రి అంతా సవ్యంగా పనిచేస్తున్నదని మాస్కో రేడియో తన ప్రకటనలో తెలుపుతున్నది. రోదసియాత్రవల్ల మానవ దేహంపై కలిగే ప్రభావం రోదసి నౌకనుండి భూమిపై దిగడం భారరహిత స్థితిలో మానవశక్తులు పనిచేసే స్థితి ఎలాఉంటుందో గ్రహించడం ఈ నౌకను ప్రయోగించడంలో గల ప్రధానోద్దేశ్యమని టాస్ వార్తా సంస్థ తెలుపుతున్నది.

వోస్టోక్ భూమికి 160 మైళ్ళ ఎత్తున అండాకారవలయంలో తిరుగుతున్నది. టన్నులలో చెప్పాలంటే ఈ రోదసి నౌక బరువు నాల్గున్నర టన్నులు ఉంటుంది గత ఏప్రిల్ 12న రష్యా మానవుని విశ్వాంతరాళంలోనికి పంపినది. మేజర్ యూరీ గగారిన్ అప్పుడు 1.8 నిముషాలు రోదసిలో పరిభ్రమించి భూమిపై సురక్షితంగా దిగాడు.

ఇప్పుడు ప్రయోగించిన రష్యన్ రెండవ రోదసి నౌక మేజర్ జర్మన్ స్టెపానోవిచ్ టిటోవ్‌తో 88.6 నిముషాలకొకమారు భూమిచుట్టూ తిరుగుతున్నది. ఈ నౌక భూమికి 110.6 మైళ్ళనుండి 159.7 మైళ్ళ ఎత్తున పరిభ్రమిస్తున్నది.

ఈ నౌకలో మేజర్ టిటోవ్ మాస్కోపైనుండి ప్రయాణిస్తున్నపుడు మిగతా ప్రపంచానికి ఈ వార్త అందించబడింది. మేజర్ టిటో తాను విశ్వాంతరాళంలో బాగానే ఉండగలుగుతున్నానని ఈ నౌకనుండి సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌కు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటికి సోవియట్ ప్రభుత్వానికి సందేశం పంపాడు.

కృశ్చేవ్ తాము సోవియట్ ప్రజలు ఆనందభరితులుగా ఉన్నట్టు యీ రోదసీ యాత్రికునికి ప్రతిసందేశాన్ని పంపారు. తొలి రోదసీ నౌకను మేజర్ గగారిన్‌తో ప్రయోగించినపుడు ఉన్నంత సంరంభం మాస్కో వీధులలోను, ప్రజలలోను ఇప్పుడు కాన్పించలేదు. అన్ని వ్యవహారాలు యథాప్రకారం సాగిపోతున్నాయి.

మాస్కో టెలివిజన్‌లో ఈ రెండవ రోదసీ యాత్రికుని ఫొటో చూపబడింది. ఉరల్ నుబ్రానికి ఈశాన్యములో గల కజక్ రిపబ్లిక్‌లోని టైకోనూర్ ప్రయోగ కేంద్రంనుండే ఈ రోదసి నౌక ప్రయోగింపబడిందని, ఉదయంపూట రోదసి నౌకల ప్రయోగానికి అనుకూలముగా ఉంటుందని, అప్పుడు వాతావరణం విస్తరించి ఉండక కుంచించుకొని ఉంటుందని పేర్కొనబడుతున్నది. మేజర్ గగారిన్ వెళ్ళిన రోదసి నౌక కన్నా ఇది 18.2 పౌండ్లు ఎక్కువ బరువు వున్నదని తెలుపబడుతున్నది. గగారిన్ నౌక ప్రయాణించిన ఎత్తు కన్నా ఇది 27.9 మైళ్ళు క్రిందుగానే ప్రయాణించుతున్నది. భూమి చుట్టూ తిరగడములోగూడా దానికన్నా అరనిముషం నెమ్మదిగా తిరుగుతున్నది.

ఈ రోదసి నౌక ఇప్పటికి భూమిని మూడు మార్లు చుట్టింది, సోవియట్ సైంటిస్టులు రోదసి నౌకలోని మనిషి స్థితిగతులు ఎప్పటికప్పుడు కనిపెడ్తూనే ఉన్నారు. ఈ నౌక భూమి చుట్టూ దాదాపు 17 మార్లు అనగా 15 నుండి 20 మార్లు తిరుగగలదని, దీని నావికుడు టిటో 24 గంటలు రోదసిలో ఉండగలడని సోవియట్ వర్గాలు తెలుపుతున్నాయి.

మేజర్ టిటోవ్ రేపు 12-30 గంటలకు (భారత కాలమానం) నిర్ణీత స్థలంలో సోవియటు భూభాగంలోనే దిగుతాడు. ఈ స్థలం మధ్య రష్యాలోని పారాటోవ్ పట్టణంవద్ద వోల్గా నది సమీపంలో కలదని మేజర్ గగారిన్ గూడ గత ఏప్రిల్ 12వ తేదీన ఇక్కడనే దిగాడని తలచబడుతున్నది.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం

హైద్రాబాదు, ఆగస్టు 6

పార్టీ క్రమశిక్షణను భంగపరిచే వారిపై ఇకనుండి గట్టి చర్య తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేడు తీర్మానించింది.

ప్రభుత్వాన్ని మంత్రుల బహిరంగంగా విమర్శించినట్టి సంఘటనలు నేటి సమావేశంలో చర్చకు తేబడినవి. ముఖ్యమంత్రి గతాన్ని విస్మరించాలని ఇకనుండి ఇట్టి ఉల్లంఘనలు జరుగకుండా చూడాలని లేనిచో గట్టి చర్యలు తీసుకోబడగలవని తెలిపారని భావింపబడుతున్నది.

పార్లమెంటువర్షాకాల సమావేశం

తృతీయ ప్రణాళికపై 21నుండి చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 6

రేపు ప్రారంభము కానున్న లోకసభాసమావేశము ఆగస్టు 16 అంతర్జాతీయ వ్యవహారాలపై చర్చ జరుపుతుంది. తృతీయ ప్రణాళికపై ఆగస్టు 21న చర్చ ప్రారంభమౌతుంది. ఆగస్టు 14 లోకసభనుండి విడిపోవునట్టి రాజ్యసభ విదేశీ వ్యవహారాలపై 23 న, ప్రణాళికపై 28న చర్చల వారం భిస్తుంది.

లోకసభ ప్రారంభ దివసముననే ప్రణాళిక, దేశములోని వరదల విషయములో తయారు చేయబడిన నివేదిక ప్రవేశ పెట్టబడతాయి.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

ఆగస్టు 14 న తిరుపతిలో

హైద్రాబాద్, ఆగస్టు 6

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యనిర్వాహవర్గము ఆగస్టు 14 న సాయంత్రము 4 గంటలకు తిరుపతిలో సమావేశమగుచున్నది. అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి కూడా యీసమావేశంలో పాల్గొంటున్నారు. సమావేశం యితర విషయాలతోపాటు రానున్న ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పాత్రనుగూర్చి పరిశీలించనున్నట్లు తెలిసింది.

పంజాబీ రాష్ట్రానికై ప్రాణాంకితం

సంత్ ఫతేసింగ్, మాస్టర్ తారాసింగ్ సిద్ధంగాయున్నారట

అమృత్సర్, ఆగస్టు 6

శిరోమణి అకాలీదళ్ అధ్యక్షులు సంత్ ఫతేసింగ్ ఒక ప్రకటనలో మాస్టర్ తారాసింగ్, తాను ఒకరి తర్వాత ఒకరు పంజాబీ రాష్ట్ర సాధకై ప్రాణాలంకితం చేయుటకు సిద్ధముగా యున్నట్లు పేర్కొన్నారు. తమ తర్వాత పంజాబు రాష్ట్రమందు అభిమానముకల వారంతా ప్రాణాంకితానికి పూనుకుంటారని ఆయన తెలిపాడు. సిక్కులు యే పరిస్థితుల్లో నైనాసరే శాంతియుతంగా యుండాలని ఆయన కోరాడు.

పత్యేక పన్నుల సలహా సంఘం

యేర్పాటు చేయుటకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 6

డైరెక్టు టాక్సెస్ విధాన విచారణా సంఘ సిఫార్సులపై డైరెక్టు టాక్సెస్ సలహా సంఘాన్ని ఏర్పాటు చేయుటకు కేంద్ర ప్రభుత్వము నిర్ణయించింది. ఈసంఘానకు అధ్యక్షులుగా ఆర్థికశాఖ మంత్రి ఉపాధ్యక్షులుగా ఉపమంత్రి యుంటారు. 10 మంది అనధికార సభ్యులతోను, నిగ్గురు అధికార సభ్యులతోను కూడి యుండు యీసంఘంలో ఇండియన్ ఛేంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ సమాఖ్య అధ్యక్షులు. అసోసియేషన్ ఛేంబర్స్ ఆఫ్ కామర్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు ఎక్స్ అఫిషియో సభ్యులుగా టారు.

రాయలసీమ అభివృద్ధికి రు. 50కోట్లు

కేంద్రం యివ్వాలని కన్వెన్షన్ అభ్యర్థన

హైద్రాబాద్, ఆగస్టు 6

రాయలసీమ ప్రాంతంలో క్షామ పరిస్థితులు ఏర్పడకుండా శాశ్వత నివారణ చర్యల తీసుకోవాలని నేటి సాయంత్రం రాయలసీమ ప్రాంత వివిధ రాజకీయ పార్టీల శాసన సభ్యులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థించారు.

రాయలసీమ ప్రాంత శాసనసభ్యుల కన్వెన్షన్ శ్రీ కె. కోటిరెడ్డి అధ్యక్షతన జరుగగా దీనికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు. రాయలసీమ ఆర్థికాభివృద్ధికై రానున్న పది సంవత్సరాలలో కేంద్రం రు. 50 కోట్ల మేరకైనా సహాయపడాలని ఈ సదస్సు కోరింది.

ముఖ్యమంత్రి ఈసదస్సును ప్రారంభిస్తూ రాయలసీమ ఎప్పుడూ కరువు సాటక పరిస్థితులను ఎదుర్కొంటూ ఉంటుందని గత ఐదు సంవత్సరాలలో ఈ ప్రాంత అభివృద్ధికై పెద్ద మొత్తాలలో డబ్బు వ్యయపరచబడినా శాశ్వత నివారణ కలుగలేదని అన్నారు.

కె. సి. కాలువ తుంగభద్రప్రాజెక్టు మినహా వేరే ప్రధానమైన లేక అల్పమైన నీటి వనరులులేవు. అందువల్ల వ్యవసాయానికై బావుల త్రవ్వకం పథకాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకై తగు అవకాశాలు కల్పింపబడుతున్నాయని ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ పారిశ్రామికంగా చాలా వెనుకబడి ఉన్నదని ప్రత్తిపండే స్థలాలలో ఎక్కువగా నూలు మిల్లుల ఏర్పాటుకు అవకాశం ఉన్నదని చక్కెర ఫ్యాక్టరీలు గూడా ఏర్పరచవచ్చునని ప్రత్తిగింజలు వేరుసెనగనుండి నూనెను తీయవచ్చునని వ్యవసాయ సంబంధ పరిశ్రమల అభివృద్ధి పరచవచ్చుని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో సూచించారు. రాయలసీమలో ఖనిజ సంపదకూడా ఉన్నది. వానిని వెలికి తీయవలెను.

హైద్రాబాద్ ఆస్బెస్టస్ సిమెంట్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ వారు కడపజిల్లా పులివెందలలో సిమెంటు ఫ్యాక్టరీని ఏర్పరచేందుకు ప్రయత్నిస్తున్నారని రాయలసీమ అభివృద్ధికై సమగ్రమైన పథకం ఒకటి తయారు చేయాల్సిన అవసరం ఉన్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన శ్రీ కె. కోటిరెడ్డి మరియు గ్రామకృష్ణ రాజుగారలు ప్రసంగిస్తూ రాయలసీమలో అన్ని రకాల పరిశ్రమల ఏర్పరచవచ్చని, ముడిసరుకులు చాలా ఉన్నాయని అన్నారు.

పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అబ్బూరి సత్యనారాయణరాజు ప్రసంగిస్తూ రాయలసీమ అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వము కృషి చేస్తున్నదన్నారు ఈ ప్రాంతాన్ని ఏవిధంగా పారిశ్రామికము చేయవచ్చునో ఆలోచించడమవుతున్నదని తెలిపారు.

ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ రాయలసీమ అభివృద్ధికై వివిధ రకాల ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వంముందు ఉన్నాయని. వీని రచనకై వేరే కమిటిని ఏర్పాటు చేయవలసిన అగత్యం లేదన్నారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ పి.రంగారెడ్డి రాయలసీమ ప్రజలకు త్వరగా ఫలితముల ఇచ్చే పథకాలు అమలుపరచుటకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ప్రభుత్వమే వ్యవసాయపు బావుల ఆధునిక యంత్రాలతో త్రవ్వించి, రైతులనుండి ఆ ఖర్చును వాటాల మీద రాబట్టుతోవాలన్నారు.

వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి రాయలసీమలో బావుల త్రవ్వకం స్కీముకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందన్నారు. ఈ ప్రాంతాన్ని అన్నివిధాలా అభివృద్ధివరచడానికి ఆలోచింపబడుతుందన్నారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల స్కేళ్ళ పునః పరిశీలన

ఒకమాసంలో నేజరుగాలనివిజ్ఞప్తి

హైద్రాబాద్, ఆగస్టు 6

ఇంతవరకు కుదుర్చుకున్న ఒడంబడిక సెప్టెంబరు 1961లో అంతమవుతుంది గనుక ఆర్. టి. సి. ఉద్యోగుల వేతనాల పునఃపరిశీలనను కార్పొరేషన్ ఒక మాసములోగా జరుపాలని ఆర్. టి. సి. ఉద్యోగుల నగరశాఖ కార్యదర్శి శ్రీ సి. రామోహనరావు మొన్న నగర బస్సుడిపోదగ్గర జరిగిన ఆర్. టి. సి. ఉద్యోగుల సమావేశములో ప్రసంగిస్తూ ఒక హెచ్చరిక చేశారు. సమావేశానికి సంఘాధ్యక్షులు శ్రీ మక్‌దూం మొయినుద్దీన్ ఎమ్. ఎల్. సి. అధ్యక్షత వహించారు.

"ఆర్. టి. సి. ఉద్యోగుల సంఘాధ్యక్షుడు కోర్కెల నివేదిక యింత వరకే మేనేజ్‌మెంటుకందజేయబడింది. ఆనివేదికలో నూతనస్కేళ్ళ నములు పరచగూడదని, పాతస్కేళ్ళనే అమలు పరుస్తూ డి.ఏ. లోరు 10 పెంచాలని, ప్రభుత్వోద్యోగుల పిల్లలకువలెనే ఆర్. టి. సి. ఉద్యోగుల పిల్లలకుకూడ విద్యాసౌకర్యాలను కలిగించాలని నివేదికలో కోరబడింది" అని శ్రీరామ మోహన్ రావు తెలిపారు.

నూతన వేతనస్కేళ్ళ నంగీకరించి ప్రభుత్వము పొరపాటు చేసిందని శ్రీ మక్‌దూం అభిప్రాయపడ్డాడు.

ఊరేగింపులు, ప్రదర్శనలపై నిషేధం

హైద్రాబాద్, ఆగస్టు 6

7 వ తేదీ మొదలుకొని 12వ తేదీ అర్ధరాత్రివరకు రాష్ట్ర శాసనసభ ప్రాంతంలో అర మైలు లోపు ఊరుగు లేక అంతకన్నా ఎక్కువ మంది ప్రదర్శనలు, ఊరేగింపుల జరుపడాన్ని నగర పోలీస్ కమిషనర్ నిషేధించారు.

అఫ్ఘాన్ జెట్ విమానం విడుదల

కరాచి, ఆగస్టు 6

పెషావర్‌లో జూన్ నెల 18 వ తేదీన తప్పునిసరిగా దిగిన అఫ్ఘాన్ జెట్ బాంబర్ విమానాన్ని దాని సైనికులను విడుదల చేయండినటుల పాక్ ప్రభుత్వం ప్రకటించింది.

ఇరానియన్ విమానంపై సోవియటు దాడి

టెహరాన్, ఆగస్టు 6

కాస్పియన్ సముద్రంపై గత శుక్రవారం సోవియటు ఫైటర్ విమానాలు ఇరానియన్ ఫైటర్ విమానంపై దాడిచేసి దాని ఇంజన్లలో ఒక దానియందు మంటల రేకెత్తించాయి.

అస్సాంలోని కొండ జిల్లాలు

ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచాలని ఆందోళన

షిల్లాంగ్, ఆగస్టు 6

అఖిలపక్ష కొండ ప్రాంతాల నాయకుల చర్యాసమితి అక్టోబర్ 24న ప్రత్యేక రాష్ట్ర వాంఛా దినాన్ని జరుపడానికి ఆరోజు ప్రదర్శనలు, సమావేశాలు, శాంతియుత హర్తాళాలజరుపడానికి నిర్ణయించినది.

డాక్టర్ ఎం. కె. పండిత్

ప్రిన్సిపాల్ మెడికల్ కాలేజి మొహతెమీం ఉస్మానియా ఆసుపత్రి పెథాలజీ డిప్లొమా వారియు చున్నారు: నేను గత కొలది దినములలో డాక్టర్ లుఖ్మాన్ గారిని కలియుట తటస్థించినది. వారిచే నా కంటి పరీక్ష చేయించితిని ఎందుకన నా కంటి అద్దముల వలన బాధచెందుచుంటిని. నాకంటి పరీక్ష చేసినందుకుగాను నాకు తృప్తికలిగి ఆనందము చేకూరినది. మంచిగా పరీక్షించిరి. వీరు కంటి పరీక్షలో చాలా నేర్పరి అనుటలో ఏలాటి సందేహములేదు. వారు రెఫ్రాక్షన్ స్పెషలిస్టు (కంటి పరీక్ష చేయు నిపుణుడు)లో చాలనేర్పరి. నేను నా మిత్రులద్వారా వారి సంగతి విని వారి వయస్సుకు అనుగుణమంచి అద్దములు ఇవ్వగలరని నమ్మితిని నా నమ్మకము నిజమని రుజువైనది. వారు పరీక్షించి యిచ్చిన అద్దములు ఇపుడు వాడుచున్నాను. చాల నమ్మకమైనవి. నా కండ్లకొరకు వారు యిచ్చిన మందులు చాల లాభకరమైనది. ఏరీ ప్రదేశపని ప్రతిభావంతముగా ఉండునని నా అనుభవమువల్ల తెల్పుచున్నాను. వీరు తమ ప్రతిభతో చాల కాలము ప్రజా సేవ చేయుదురు గాక యని దేవుని ప్రార్థిస్తున్నాను. రెఫ్రాక్షన్ అనునది ఒక కళ మరియు డాక్టర్ గారు యీ కళలో అనుభవముగల ఉపాధ్యాయుడు.

సం॥ ఎం. కె పండిత్,
(ఎం. ఎ. ఎం. ఆర్. సి. పి. డి. ఎం. టి. బి. డి.)
కాచిగూడ స్టేషన్ రోడ్డు,
హైద్రాబాద్.

ANDHRA MATRIC

Students who have studied upto 8th or 9th class and intend to take the Matriculation Examination of the Andhra University in March 1962 [as private candidates] are advised to join us at once. Regular classes for the Academic year 1961-1962 have commenced and are running in full swing. We provide for English, Telugu, Hindi and Urdu media.

Separate classes for girls by lady teachers are our speciality. Take five [5] easy subjects of your choice and pass Matriculation this year.

Join with confidence the most reliable and reputed institution of Andhra Pradesh.

PEOPLES TUTORIAL COLLEGE
Gunfoundry, Hyderabad.

8వ సంయుక్త వారం!

బి. ఆర్. ఫిల్మ్స్:

కానూన్

ఆశోక్‌కుమార్, నందా మరియు రాజేంద్రకుమార్.

జమ్‌ఖుడ్
(ఎయిర్ కండిషన్డు) హైద్రాబాద్.
నేడు 3 ఆటలు:
9-30, 6-30మరియు 9-30.

అజంతా
సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-30 9-30.

మూవీస్ (ప్ర)లిమిటెడ్ విడుదల.

నేటి నుండి గురువారం వరకు

సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీలు

దేవదాస్

(తెలుగు)

నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి.

కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

భారతదేశ వాణిజ్యం

గత దశాబ్దంగా భారతదేశపు ఎగుమతులు నిలుకడగా ఉండిపోయినవి. ప్రోత్సాహకరంగా లేవు. ఈ విషయాన్ని ప్లానింగు కమీషన్ అంగీకరించినది. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ఈ ఎగుమతుల విలువ రు. 609 కోట్లని అంచనా వేసిరి. కొరియా యుద్ధంవల్ల 1951-52 సం॥లో ఎగుమతులు విరివిగా జరిగినవి. ద్వితీయ ప్రణాళికలో ఎగుమతుల విలువ రు, 624 కోట్లని అంచనా వేసిరి, 1958 సం॥లో అమెరికా, ఐరోపా దేశాలలో ఏర్పడిన మాంద్యంవల్ల అనుకున్న విధంగా ఎగుమతులు జరుగలేదు. ద్వితీయ ప్రణాళికలో మొత్తంమీద ఎగుమతులు 9 శాతం పెరిగినవి. 1951-52 నుంచి 1960 61 వరకు జరిగిన ఎగుమతుల విలువ కోట్ల రూపాయలలో ఈ క్రింది విధంగా ఉన్నది:-

1951-52 లో	723
1952-53 లో	577
1953-54 లో	531
1954-55 లో	593
1955-56 లో	609
మొత్తం రు.	3033 కోట్లు.
సగటున రు.	609 కోట్లు.
1956-57 లో	620
1957-58 లో	636
1958-59 లో	573
1959-60 లో	644
1960-61 లో	645
మొత్తం రు.	3118 కోట్లు.
సగటున రు.	624 కోట్లు.

సాధారణంగా భారతదేశం నుంచి వ్యవసాయోత్పత్తి సరుకులే ఎక్కువగా ఎగుమతి చేయబడును. ముఖ్యముగా టీ, ప్రత్తి, గుడ్డ, జనపచారసరుకులు, మసాలాదినుసులు, తోళ్ళు, పొగాకు, ఎగుమతులు జరుగును.

భారతదేశపు ఎగుమతి వ్యాపారం ప్రస్తుతం పశ్చిమఐరోపాలో 39 శాతం, యు. కె.తో 28 శాతం ఉన్నది. ఉత్తర అమెరికాతో మన వ్యాపార సరళి 21 శాతం నుంచి 17 శాతంవరకు పడిపోయినది. ఇనిఎఫ్ ఇ దేశాలతో మన దేశపు వ్యాపారం నిలకడగానే ఉన్నది. జపాను దేశానికి ఎగుమతులు విరివిగానే జరిగినవి. దీనికి కారణం ముడి ఇనుముతోచేయబడిన వస్తువులు ఎక్కువగా ఎగుమతి చేయడం జరిగింది. రష్యా, తూర్పు ఐరోపా దేశాలతో మన దేశపు వ్యాపారం మొదటి ప్రణాళికా కాలంలో 1 శాతంఉంటే, ద్వితీయ ప్రణాళిక తుదకు 8 శాతం వరకు పెరిగింది.

పశ్చిమ ఐరోపా నుంచి దిగుమతులు 30 శాతం నుంచి 50 శాతం పెరిగినవి. తూర్పు ఐరోపా నుంచి దిగుమతులు 4.2 శాతంవరకు పెరిగినవి. (అయితే 1960 సం॥లో 3.7 శాతంవరకు తగ్గిపోయినవి. ఉత్తర అమెరికానుంచి ప్రధానముగా ఆహారధాన్యాలు దిగుమతి చేసికొనుట జరిగింది.

మన దేశపు ఎగుమతులను విరివిగా అభివృద్ధి చేయవలసిన అగత్యం ఎంతగానో ఉన్నది. మన విదేశీ మారక ద్రవ్యనిధులు చాలవరకు క్షీణించిపోయినవి. మన అవసరాలను విధిగా తగ్గించుకోవాలి. పొదుపుపుద్యమాన్ని ప్రోత్సహించాలి. ధరలను పెరగకుండా అదుపులో పెట్టాలి. మన దేశము ఆర్థికవిధానం లోటులేకుండా క్రమబద్ధంగా ఉండాలంటే, ఎగుమతులను ఎక్కువచేసి విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించుకోవాలి. మన పరిశ్రమలను అభివృద్ధి చేసికొనాలి. ప్రతి పరిశ్రమలోను ఒక క్రమబద్ధమైన విధానాన్ని రూపొందించుకోవాలి. మన పారిశ్రామిక లైసెన్సింగు విధానాన్ని తగుమార్పులుచేసి ఎగుమతులను ప్రోత్సహించాలి. మన జాతీయతకు భంగం వాటిల్లకుండా, మన వ్యాపారం కుంటుపడకుండా, నూతన మార్కెట్లను అన్వేషించి మంచి శిక్షణ పొందిన అనుభవశాలురను విదేశాల్లో నియమించాలి.

తృతీయ ప్రణాళికలో ఎగుమతుల ద్వారా రు. 3450 కోట్లు లభించునని ప్లానింగు కమీషన్ వారు అంచనా వేసిరి. ఈ ప్రణాళికా సమయంలోనే మన ఎగుమతి వ్యాపారాన్ని పెంచుకొని డబ్బు సంపాదించినట్లయితే నాల్గవ ప్రణాళికలో భారీఎత్తున జరగవలసిన సౌకర్యములను చేసికొనుటకు అవకాశముంటుంది. మన దేశం స్వయం పోషకంగా వుండాలన్నా, ఆర్థికంగా బాగుపడాలన్నా ఎగుమతి విధానాన్ని ప్రోత్సహించాలి.

మన దేశపు అమ్మకపు విధానములో పశ్చాయిష్టంగా ఉండుటవల్ల, ఎగుమతులను ప్రోత్సహించలేకుండా ఉన్నాం. సంప్రదాయంగా ఎగుమతి చేసే వస్తువులను పెంచలేకపోవటం మన బలహీనతే కారణం. ఈ రోజున కూడా కొత్తమార్కెట్లను చేజిక్కించుకొనుటకు అవకాశమున్నది. ఉదాహరణకు "టీ" అమ్మే విధానాన్ని పరిశీలించుదాం. ఇటలీ దేశంలో "టీ" అమ్మకానికి అవకాశమేలేదని టీబోర్డు నిర్ణయించింది. ఇది సత్యదూరం. నిలోను దేశం ఇటలీ మార్కెట్టును వశపర్చుకొన్నది. ఈ రోజున ఇటలీలో "ఇండియన్ టీ"ని గురించి మాట్లాడే వారే లేరు. ఎక్కడ చూచినా "సిలోను టీ" మాటలే వినపడును. కొన్ని రాజ్యాలు అమ్మకపు విధానంలో మంచి నిపుణతను సంపాదించినవి. అందులో జపాను ప్రధానమైన దేశం. ప్రపంచ మొత్తంలో జపాను వ్యాపారస్తులు పేరు సంపాదించుకొన్నారు. ఇతర దేశాలలో జపాను వస్తువులు ఎక్కువగా అమ్ముడుపోవును. ఈ కిటుకంతా అమ్మకపు విధానంలోనే ఉన్నదని తెలియుచున్నది. ప్రపంచంలో ప్రతి పెద్ద పట్టణంలో జపాను సేల్సుమన్ ఉంటాడు. ప్రతి కంపెనీకి తిరిగి ఆర్డర్లు తెచ్చుకుంటారు. విసుగు విరామంలేకుండా కష్టపడి పనిచేస్తారు. మన పారిశ్రామిక వేత్తలు కొన్ని మార్కెట్లలోనికి జొరబడినారేగాని వ్యాపారాన్ని విస్తృతం చేసికొని లేకపోయినారు. అంతర్జాతీయ వ్యాపారంలో మన దేశపు వస్తువులకు ఎంతగానో గిరాకి ఉన్నది. నాణ్యతను ముఖ్యంగా గమనించాలి.

వ్యాపార రంగంలో శ్రద్ధచూపనందున మన దేశం అనేక కమిటీలలోను, కౌన్సిళ్ళలోను సభ్యత్వం పోగొట్టుకొన్నది. ఎగుమతి సంస్థలను తప్పని సరిగా ఏర్పర్చుకోవాలి. దిగుమతులను ఎగుమతులతో ముడిపెట్టాలి. అప్పుడు విధిగా ఎగుమతి చేయవలసిన ఆవశ్యకత, వాడకం తగ్గించుకొనే అవసరం ఏర్పడును. అప్పుడు ఫలితాలు గొప్పవిగా ఉండును. భారతదేశం పురోభివృద్ధి చెందును.

—యన్. యన్. రావు.

తమ భవిష్యత్తు నిర్ణయహక్కు పశ్చిమ బెర్లిన్‌వాసులకు లేదా?

-:ఎలిసబత్ బార్కర్

ప్రశాంతంగా బెర్లిన్ సమస్యను పరిష్కరించాలనే పాశ్చాత్య రాజ్యాలు యత్నించుతున్నయ్. అమెరికా రక్షణ బలాలను పటిష్టంచేసే సందర్భంలో ఆ దేశ ప్రజలకు ఇచ్చిన సందేశంలో యీ సంగతిని విశదం చేశారు. అధ్యక్షుడు శ్రీ కెన్నడీ. అంతకు ముందు కొన్ని రోజుల కిందట శ్రీ కృశ్చేవ్ బెదరింపులూ, శ్రీ ముఖం పద్ధతి మానేసి సంప్రదింపుల ద్వారా పరిష్కారానికి సుముఖులవుతారని ఆశించుతున్నామన్నారు బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డు హోమ్.

దాదాపు అన్ని దేశాల మాదిరిగా అణ్వస్త్ర యుద్ధమంటే నిరసిస్తవి-పాశ్చాత్య రాజ్యాలు - సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించాలని అభిలషించుతవి. ఒకే ఒక విషయంలో మాత్రం నిష్కర్షగా ఉండక తప్పదు- అదేమిటీ? పశ్చిమ బెర్లిన్ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల విషయంలో బేరమేమీ పనికిరాదు.

లార్డు హోమ్ చెప్పినట్టు పశ్చిమ బెర్లిన్ ప్రజలు స్వతంత్రులు. ఎవరి అరడీ లేకుండా ఇక ముందు కూడా స్వతంత్రులుగా బ్రతికే హక్కు వారికి ఉన్నది. ఉండవలసినదిగా పశ్చిమ బెర్లిన్ ప్రజలు కోరితే అక్కడ ఉండే హక్కు మిత్రరాజ్యాలకు కలదు. తమ భవితవ్యాన్ని పశ్చిమ బెర్లిన్‌లోని 20,00,000 ల మంది ప్రజలే నిర్ణయించుకుని, తమ ఇష్టం వచ్చినట్టు జీవించే హక్కునూ, అవకాశాలనూ పరిరక్షించుతామని వాగ్దానం చేసినవి పాశ్చాత్య రాజ్యాలు. అమెరికా అధ్యక్షుడు హెచ్చరికచేసినట్టు పాశ్చాత్య రాజ్యాలకు స్వార్థదృష్టి ఎక్కువనీ మెతకతనం జాస్తి- వాటిలో వాటికి ఏకాభిప్రాయం లేదు కనుక- ఇతర దేశాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పరిరక్షించలేవని భావించడం చాలా ప్రమాదకరం.

మానవతకు సంబంధించిన సమస్య: అంటే బెర్లిన్ సమస్యపై ఇప్పటి అసలు తగాదా మానవతకు సంబంధించిన ప్రధాన సమస్య గురించి ఏమిటీ? అంత ప్రధాన సమస్య ఏమిటీ? పశ్చిమ బెర్లిన్ ప్రజల స్వేచ్ఛా వాణితో సహా ప్రజల స్వేచ్ఛాప్రియ విధానమే పాశ్చాత్య రాజ్యాల అభిమతం. మరి శ్రీ కృశ్చేవ్ పశ్చిమ బెర్లిన్ ప్రజల ఇష్టానికి విరుద్ధంగా యుద్ధం బెదిరింపులతో లేదా యుద్ధం ద్వారా పశ్చిమ బెర్లిన్ ప్రస్తుత స్థితిని మార్చవలెనని కృతనిశ్చయులైనట్టు కనపించుతుంది.

లార్డు హోమ్ అన్నట్టు - పశ్చిమ బెర్లిన్ ప్రజలే తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునే పద్ధతికి - తాను అనుకూలముగా ఉన్నట్టు శ్రీ కృశ్చేవ్ అప్పుడప్పుడు మాట్లాడిన మాట నిజం. నిజంగా సోవియట్ రష్యా అభిమతం అదే అయితే సంప్రదింపులు సుసాధ్యమే. దురదృష్టవశాత్తు శ్రీ కృశ్చేవ్ మాటలను ఉన్న వాటిని ఉన్నట్టు నమ్మడానికి వీలులేని విధంగా అనేక సందర్భాలలో సోవియట్ రష్యా వ్యవహరించినది.

పశ్చిమ జర్మనీలోకి వలస వెళ్ళడానికి వీలులేకుండా ఇంతవరకూ తూర్పు జర్మనీలో కట్టుబాట్లేమీ చేయలేదు. అందువల్ల ఇష్టమైతే పశ్చిమ బెర్లిన్‌కు వలసవెళ్ళే వీలు తూర్పు జర్మనీ ప్రజలకు ఉన్నది. రోజూ 1,000 మంది ఆ విధంగా పశ్చిమ బెర్లిన్‌కు వెళ్ళారు. పరిష్కారం సాధ్యమే; తమ ప్రతిబింబంగా ప్రపంచమును రూపొందించవలెనని పాశ్చాత్య రాజ్యాలు అభిలషించడం లేదు. ఏదో ఒక సమాజ వ్యవస్థకు ప్రతిరూపంగా నమ్మిన సిద్ధాంతానికి అనుగుణంగా ప్రపంచమును మూసలో పోసి రూపొందించే పద్ధతిని అంగీకరించు పాశ్చాత్య రాజ్యాలను అమెరికా విదేశాంగ మంత్రి శ్రీడీన్‌రస్క్ అన్నారు.

పాశ్చాత్య రాజ్యాల అభిప్రాయములో అన్ని దేశాల ప్రజలకూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల హక్కు ఉన్నది.

ఈ దృష్టిలో పరిశీలించితే బెర్లిన్ తగాదా స్థానిక సమస్యకాదని అర్థమవుతుంది. మానవ వ్యవహారాలను కనిపించే రెండు పరస్పర విరుద్ధ సిద్ధాంతాలు సంఘర్షణ పడుతున్నవి. ప్రశాంత పరిష్కారం సాధ్యమనే పాశ్చాత్య రాజ్యాల అభిప్రాయం- అయితే 20,00,000 స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను మంటకలిపి మాత్రం కాదు.

శ్రీ విశ్వనాథకు కరీంనగరులో పీఠ్కోలు సమావేశం

కరీంనగర్, ఆగస్టు 6

కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథసత్యనారాయణ కరీంనగర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పదవినుండి విరమించిన సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంఘము స్థానిక గ్రంథాలయముల పక్షమున గతవారంలో పీఠ్కోలు సమావేశం జరిగినది. సారస్వత జ్యోతి సంచార గ్రంథాలయము, వాసవీ గ్రంథాలయము మున్నగు వివిధ సాహిత్య, వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు ఆయనను సత్కరించారు.

శ్రీ మాన్ వానమామలై జగన్నాథాచార్యులు స్వాగతపద్యములు చదివిన తరువాత జిల్లా గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ బి. వెంకట్రామారావు స్థానికగ్రంథాలయములఉద్యమ చరిత్రను జిల్లాసంఘము చేయుచున్న కృషిని వివరించారు. శ్రీ సత్యనారాయణ ప్రతిభా వ్యుత్పన్నతల్ని ఆయన ప్రశంసించారు. తదనంతరము కవిసమ్రాట్‌ను సన్మానిస్తూ ఖద్దరు శాలువను బహూకరించారు. శ్రీ సత్యనారాయణ ఆశుకవిత్వములో తమ సందేశమునిచ్చారు.

శ్రీ ధూళిపాళ శ్రీరామమూర్తి, శ్రీ హరికిషన్ రావు, శ్రీ ఎం.వి. నరసింహారెడ్డి కూడా ప్రసంగించారు.

సమావేశానంతరం కవిసమ్రాట్ సారస్వత జ్యోతి గ్రంథాలయమును సారస్వత జ్యోతి సంగ్రహాలయమును సందర్శించి అచ్చట సమకూర్చబడిన తాళపత్ర గ్రంథములను వ్రాతప్రతులను ప్రాచీన నాణెములను ఇటుకలను పరిశీలించారు.

అభినందన సమావేశం

జాతీయ సరస్వతీ గ్రంథాలయ కార్యదర్శి శ్రీ యం.వి నరసింహారెడ్డి గారు కరీంనగరం ఎస్.ఆర్.ఆర్. కాలేజీ విద్యార్థిసంఘ కార్యదర్శిగా ఎన్నుకోబడిన సందర్భము పురస్కరించుకొని నాటిరాత్రి జిల్లా గ్రంథాలయ సంఘ కార్యాలయములో అభినందన సమావేశము కూడా జరిగినది. శ్రీ ఎన్. హరికిషన్ రావు ఈ సమావేశమునకు అధ్యక్షత వహించిరి. శ్రీయుతులు మల్లేశం. ముకుందం, ప్రతాపరెడ్డి, వెంకటరామారావు మున్నగువారు ఉపన్యసించిరి. శ్రీ నరసింహారెడ్డి సమాధానమిస్తూ విద్యార్థి రంగములో సేవజేస్తూ పాధ్యమైనంత వరకు గ్రంథాలయ ఉద్యమమునకు తోడ్పడెదమనిరి.

ఈ సందర్భమున ఫైన్ ఆర్టు కార్యదర్శిగాఎన్నుకోబడిన శ్రీ కొమిరెల్లా రెడ్డిని కూడ అభినందించారు.

"మహాకాళీ దేవాలయము (హరిబావులీ) వార్షికోత్సవం ఆగస్టు 7 న జరుపబడుచున్నది 7 వ తేది సాయంత్రం 5 గంటలకు ఏనుగుపై ఘటము, తొట్టెల ఊరేగింపు జర్గును.

ఆహార, వ్యవసాయ, కార్మికశాఖల మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఆగస్టు 16 వ తేది ఉదయం బయలుదేరి ఖమ్మం వెళ్ళుతారు. అదేరోజు సాయంత్రం హైద్రాబాదుకువస్తారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి లభించినప్పుడు?

అమెరికా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుచ్ఛక్తి, టెలిఫోను సౌకర్యాలకు ధనాన్ని అప్పుగా ఇచ్చే అమెరికా గ్రామీణ విద్యుచ్ఛక్తి సంస్థ (ఆర్ ఇఏ) కొద్దిరోజులక్రితం తన 26 సంవత్సరాల చరిత్రలో అత్యధిక మొత్తం- 6 కోట్ల డాలర్లకు పైగా - అప్పును ఆమోదించింది. దీనిలో సగం సొమ్ముతో 1,98,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి జనింపచేసే ఒక ఆవిరి యంత్రాలయం నిర్మిస్తారు. మిగతా సొమ్ముతో 1552 మైళ్ళమేరకు విద్యుచ్ఛక్తి తీగెలు వేస్తారు.

అమెరికాలోమధ్య పశ్చిమ రాష్ట్రం ఇండియానాలో ఒక సహకార సంస్థల బృందం ప్రస్తుతం సరఫరా చేస్తున్న విద్యుచ్ఛక్తిని ఈ ధనంతో అధికంచేసి, విస్తరింపచేస్తారు. ఆర్.ఇ.ఏ. నిధులుతో సహకారం అనేపదానికి ఆత్యంత ప్రాముఖ్యము ఇచ్చారు. చిన్న పట్టణాలు, పల్లెల్లోని ప్రజలు, రైతులు లాభాలు అపేక్షించని సహకారసంస్థలు స్థాపించి విద్యుచ్ఛక్తిని విరివిగాఉత్పత్తి చేసుకొని వాడుకొనటాన్ని ప్రోత్సహించేటందుకు ఒక చట్టాన్ని రూపొందించారు. 1935 లో అమలులోనికి వచ్చిన ఈ చట్టం అనేకసార్లు మార్పు చెందింది. ఆర్ ఇఏ అప్పుతో ఏ సహకార సంస్థ అయినా సరే స్వంతంగా విద్యుచ్ఛక్తి యంత్రాలయాన్ని నిర్మించుకోవచ్చును (ఈ నిర్మాణానికి బహుకొద్దిమంది పూనుకొంటారు) లేదా ప్రైవేటు కంపెనీల వద్దగానీ ప్రభుత్వ సంస్థలవద్దగానీ టోకు ధరకు తీసుకోవచ్చును. ఈ విధంగా లభించిన విద్యుచ్ఛక్తిని చిల్లరగా ఇతర ఆర్ ఇఏ (లాభం అపేక్షించని సంస్థలకు పిమ్మట ఆ సహకార సంస్థ పంచిపెడుతుంది.

అమెరికాలో నేడు గ్రామీణ వ్యవసాయక్షేత్రాలు, గృహాల్లో 97 శాతం విద్యుచ్ఛక్తినివినియోగిస్తున్నవి. 1935 లో సుమారు 11 శాతం మంది ఉపయోగించే వారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి వినియోగం ప్రతి అయిదేళ్ళకు రెండింతలు అవుతున్నది. దీనిమూలంగా వ్యవసాయ క్షేత్రాలు. పారిశ్రామిక సంస్థలు కూడా లాభం పొందుతున్నవి. విద్యుచ్ఛక్తి లైన్‌లు ట్రాన్స్‌ఫార్మర్లు, జెనరేటర్లు, అధికముగా నిర్మించవలసిన అవసరం ఏర్పడింది. అంటే రిఫ్రిజిరేటర్లు, స్టాలు, ఉతికే (వాషింగు) యంత్రాలు. పాలు పితికే యంత్రాలు, పాలలోని అతి సూక్ష్మ జీవులను (స్టెరిలైజు) నిర్మూలించే యంత్రాలు వగైరా రకరకాల పరికరాలు తయారుచేసి వ్యవసాయ క్షేత్రంలో ముఖ్యంగా పశువుల చావిడిలో అయ్యేఖర్చుతగ్గించుటో వీలయిన పరికరాలు విక్రయించేటందుకుఎక్కువ అవకాశం కలుగుతుంది.

అమెరికా గ్రామీణ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి వచ్చిన తర్వాత నానా అవస్థలు పడుతూ, దూరాన మారుమూల నతమతమవుతున్న వారికి విముక్తికలిగింది. (గ్రామీణ టెలిఫోను విధానాలు అభివృద్ధి, విస్తరణ చేసుకొనేటందుకుకూడా ఆర్ ఇఏ అప్పు ఇస్తుంది.) అంటే లక్షలాది పల్లెటూరి కుటుంబాలవారు రేడియో టెలివిజన్, టెలిఫోన్‌ల మూలంగా ప్రపంచంలో ఏ మూల ఏమి జరుగుతున్నదో తెలుసుకొంటున్నారు.

అమెరికా గ్రామీణ ప్రాంతములో చాలభాగం విద్యుద్దీపాలతో విలసిల్లుతున్నదంటే ప్రభుత్వమూ, ప్రజలూ, సమష్టిగా కృషిచేస్తున్న విషయాన్ని విస్మరించకూడదు. నేషనల్ రూరల్ ఎలక్ట్రిసిటీ కోఆపరేటివ్ అసోసియేషను జనరల్ మేనేజరు ఎస్లెడ్ టి. ఎలిప్ ఒకసారి ఇలా అన్నారు:

"మా వ్యవసాయ క్షేత్రాలు, కర్మాగారాలు విద్యుచ్ఛక్తితో నడపటంవల్లను, ప్రజాస్వామ్య సిద్ధాంతాల ఆచరణ మూలంగానూ వ్రేళ్ళు పాతుకుపోయిన అవస్థలు మటుమాయమయిపోతవి."

నిర్మల్ బార్ అసోసియేషన్

1961-62 కార్యనిర్వాహక వర్గ ఎన్నిక

నిర్మల్, ఆగస్టు 6

నిర్మల్ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఆగస్టు 2 న నిర్వహింపబడినవి. 1961-62 సంవత్సరము నూతన కార్యనిర్వాహక వర్గము యీ దిగువ సభ్యులతో యేర్పాటు చేయబడినది.

అధ్యక్షులు: పండిత్ సుదర్శన్ రావు అడ్వకేట్ ఉపాధ్యక్షులు: శ్రీ హాఫీజుద్దీన్ బి. కాం. ఎల్.ఎల్.బి ప్లీడర్, కార్యదర్శి: ఎల్ ప్రభాకర్ రెడ్డి ఎం. ఏ. ఎల్. ఎల్. బి. అడ్వకేట్, సంయుక్త కార్యదర్శి: శ్రీ దామోదర్ రావు బి. ఎస్. సి. ఎల్. ఎల్. బి. అడ్వకేట్, కోశాధికారి: శ్రీ సి. విశ్వనాథ గుప్త బి.కాం.ఎల్.ఎల్.బి. అడ్వకేట్.

కోశాధికారి తప్ప మిగతా కార్యనిర్వాహక వర్గ సభ్యులు గత సంవత్సర కార్యనిర్వాహక వర్గములో నున్నవారే యీ సంవత్సరానికై తిరిగి ఎన్నుకోబడ్డారు.

మద్రాసులో రేపటి నుండి శిల్పశాస్త్ర గోష్ఠి

మద్రాసు, ఆగస్టు 6

న్యూ మెక్సికోలోని రాస్వెల్‌లో ఉన్న రాస్వెల్ మ్యూజియం అండ్ ఆర్టు సెంటర్ డైరక్టరు డాక్టర్ డేవిడ్ గెబిర్డు,మద్రాసులో ఆగస్టు 8 వ తేదీ నుంచి 10 వ తేదీ వరకు జరిగే శిల్పశాస్త్రవేత్తల గోష్ఠిలో పాల్గొంటారు. ఈగోష్ఠి అమెరికా సమాచారశాఖ్యాలయం వారి ఆధ్వర్యాన దాసప్రకాస హోటలులో జరుగుతుంది.

శిల్పం, లలితకళలు, చిత్రకళల్లో నిపుణులైన అనేకమంది దక్షిణ భారత ప్రముఖులు ఈ గోష్ఠి జరుపుతారు, "శిల్పం, ప్రజాస్వామిక వర్ధతి",శిల్పం. మానవ అవసరాలు, "శిల్పం, తక్కిన కళలు" అనే అంశాల మీద చర్చలు జరుగుతాయి

డాక్టర్ గెబర్డుతో పాటు ఈ గోష్ఠిలో పాల్గొనే మరికొందరు ప్రముఖులు పేర్లివి: హార్వార్‌లోని కర్ణాటక కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అర్మండో మెంతేస్; మదాస్‌యూనివర్సిటీలో శిల్పకళా శాఖ ప్రొఫెసర్ ఎం. జి. దేశాయ్, బెంగుళూరులో శిల్పశాస్త్రవేత్త ఎన్. పి. చంద్రవర్కర్ బెంగుళూరులో చిత్రకళావేత్త శిల్పి అయిన డి. పి. అంబస్తా; మద్రాసులో గవర్నమెంటు మ్యూజియం సూపరింటెండెంటు డాక్టర్ ఎస్. టి. సత్యమూర్తి.

నవంబరు 1 న అమరజీవి షష్టిపూర్తి ఉత్సవాలు

విస్తృత ప్రాతిపదికపై జరుపుటకు సన్నాహాలు

హైద్రాబాద్, ఆగస్టు 6

నవంబరు ఒకటవ తేదీని భారత దేశ చరిత్రలో ముఖ్యంగా ఆంధ్ర దేశ చరిత్రలో అతిముఖ్య ఘట్టమును సూచిస్తుంది. 1960 వ సంవత్సరమునకు ముందుగనే భారత జాతీయ కాంగ్రెస్ భారతదేశమును భాషాప్రయుక్త రాష్ట్రములుగా విభజించెదనని వాగ్దానము చేసింది. ప్రజాస్వామ్యము మరియు పంచాయతీ రాజ్యం విజయవంతముగా పనిచేయవలయునన్న ప్రజా సామాన్యము దేశము యొక్క రాజకీయ ఆర్థిక వ్యవహారములలో శ్రద్ధతీసుకోవాలి. ప్రజల భాషలో ఆవ్యవహారములు నిర్వహింపబడినప్పుడే అది సాధ్యము. భారత దేశములో అక్షరాస్యులసంఖ్య ఎంతో తక్కువగానుండుట దేశం ఆర్థికముగా వెనుకబడి యుండుటవలన అధిక సంఖ్యాకమైన ప్రజలు రెండు మూడు భాషలు నేర్చుకొనుట అసంభావ్యం. కనుక భారతదేశంలో గ్రామస్వరాజ్య సిద్ధాంతమును సరిగ్గాను తృప్తికరముగాను అమలుపరుచుటకు దేశమును భాషా ప్రయుక్తముగా విభజించుట అవసరమయింది.

భారత దేశమునకు అనాదిసిద్ధమయిన "భిన్నత్వంలో ఏకత్వము" అనే సాంస్కృతిక వారసత్వమును పునః ప్రతిష్ఠ చేయవలసిన సమయం మనకిప్పుడు వచ్చింది. దీని నిమిత్తము భౌగోళిక సమైక్యతగాక భావసమైక్యతను తీసుకొని రావలయును. అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగమయమైన జీవితమును సేవా నిరతితోను, చిత్తశుద్ధితోను గడిపారు. తాను సత్యమని, సరియైనదని నమ్మిన ఆశయసిద్ధికి తన ప్రాణమును పణముగాపెట్టుటకు ముందు ఆయన ఈ విధంగా అన్నారు:

"నేను ఆంధ్రుడనుగా ఈఉపవాసమును ప్రారంభించుటలేదు. భాషా ప్రయుక్త రాష్ట్రములన్నీ శాంతియుత పద్ధతులలో పురోగమించవలయుననియే దీనికి పూనుకుంటున్నాను"

ఆంధ్రుల చిరకాల వాంఛితము నవంబరు ఒకటవతేదీని ఈడేరినది. ఆంధ్రప్రదేశ్ ఆనాడు అవతరించినది విశాల హృదయమునకు, మత సహనమునకు పేరొందిన కుతుబ్‌షాహీ సుల్తానులు ఆంధ్రప్రదేశ్‌లోని చాలా భాగమును హైద్రాబాదులోని గోల్కొండను రాజధానిగా పరిపాలించిరి.

ఇప్పుడు ఆంధ్రులందరు ఒక్కచోట చేరి గొప్పపట్టణమైన హైద్రాబాదు రాజధానిగా ఒక విశాల రాష్ట్రము నేర్పరచుకున్నారు.

1961 సం॥ నవంబరు ఒకటవ తేదీ భావ సమైక్యతాదినముగాను అమరజీవి పొట్టిశ్రీరాములు షష్టిపూర్తిఉత్సవముగాను జరుపుట సమంజసము.

అమరజీవి జన్మదినము 16-8-1961 తేదీనాడే వచ్చింది. కాని నవంబరు ఒకటవ తేదీ ఆయన త్యాగం ఫలించిన రోజు. అందువలన 1961 సం॥ నవంబరు ఒకటవ తేదీన అమరజీవి పొట్టిశ్రీరాములు షష్టిపూర్తి ఉత్సవమును జరుపుటకు ఆయన పేరున దేశము యొక్క రాష్ట్రము యొక్క భావ సమైక్యతకుప్రజలను సుఖశాంతులతో పంచాయితీ రాజ్య సాఫల్యమునకు కృషిచేయవలసినదిగా పిలుపునిచ్చుటకు అమరజీవి షష్టిపూర్తి సంఘము నిశ్చయించింది.

టేబుల్ టెన్నిస్ పోటీలలో శ్రీరామకృష్ణ ఓటమి

హైదరాబాదులో జరిగిన రెండవ ఆల్ సైన్ట్స్ టేబుల్ టెన్నిలో అంతిమ పురుషుల పోటీలో మాజీ భారత టేబుల్ - టెన్నిస్ ఛాంపియన్, నిరుటి సంవత్సర విశేషఆయిన శ్రీ కె. రామకృష్ణ, శ్రీ యమ్. ఆజామ్‌లతోలో 11-21;17-21;21-17; 18-21 గేములతో ఓడిపోవడం సంభవించింది. జూనియర్స్ సింగిల్స్ అంతిమ పోటీలో శ్రీరామచందర్, శ్రీ లక్ష్మీకాంత్‌ను 21-17;21-19; 21-15 వరుస గేములతో ఓడించడం జరిగింది. పురుషుల డబుల్స్ పోటీలో శ్రీయుతులు సురేందర్‌షా, రణ్‌ధీర్ రెడ్డిలు. శ్రీయుతులు యమ్. ఆజామ్, కృష్ణిద్ అలీలను 25-23; 17-21;21-19;17-21;23-21 గేములతో ఓడించడం జరిగింది. జూనియర్స్ డబుల్స్ పోటీలో శ్ర

అందమైన, యింపైన - శక్తివారి బట్టలలో మీ యొక్క జీవితము విశ్రాంతగా, మీ యొక్క సాయంకాలములు సంతోషవంతముగా నుండును.

శక్తి మిల్లులు ఫలవిరములైన రేయాన్లు, నైలాన్లు, క్రేపులు, జార్జెట్లు, టఫేటాలు, పాటిష్లు, మరియు బ్రోకేడ్లు అందమైన అద్దకములలో, సొగసైన రంగులలో తయారుచేయుచున్నారు.

Shakti Silks శ్రీ శక్తి సిల్కులు పోచారి ఉత్పత్తి

శ్రీ శక్తి మిల్స్ లిమిటెడ్, పోచారం చేంబర్సు, కోఠి, హైదరాబాద్.

Chilpt. 3,Pt. 469 (ఇ)

16 వ వారము!

ప్రసాద్ ప్రొడక్షన్స్:

సుసురాల్

తా: రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్, లలితాపవార్.

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్నారు.

ఆదర్శలోక్ సమర్పించు:

రాముదాద

(వయోజనులకు మాత్రమే)

తా: షేక్ ముక్తార్, తైమూల్, ప్రిన్స్ సలీం, హానీఇరాని, చాంద్ ఉస్మాని, సప్రు, నిలోఫర్.

అశోక్ మనోహర్

హైదరాబాదు. సికింద్రాబాదు.

ఆటలు: 6-30, మరియు 9-30.

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారం!

అనుపమ చిత్రావారి:

ప్యార్ కి ప్యాస్

(సినిమాస్కోప్ & గేవాకలర్)

బసంత్ - హైదరాబాద్ నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

అలంకార్ - సికింద్రాబాద్ నేడు 2 ఆటలు: 6-30, 9-30.

—కవితా పిక్చర్స్ విడుదల.

11 వ సంయుక్త వారం!

భరణి వారి:

బాటసారి

నిర్మాత, దర్శకుడు: **పి. రామకృష్ణ**

తా: భానుమతి, నాగేశ్వరరావు, జానకి.

కమల్ - హైదరాబాద్. నేడు 2 ఆటలు: 2-30, 9-30.

పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్. తదుపరిమూవీ: కృష్ణ - నల్గొండ

—నవయుగ.

2 వ వారము

విఠల్ ప్రొడక్షన్స్

కనకదుర్గ పూజా మహిమ

తా: కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల.

చిత్రా - సికింద్రాబాద్. **సెలెక్టు** - బొల్లారం.

ఆటలు: 6-00 మరియు 9-30.

—పూర్ణా విడుదల.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

మంగళవారం ఆగస్టు 8

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడ నుండి కిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా. 7-15 విజయవాడవలె. 7-45 సంగీత శిక్షణ (విజయవాడ నుండి కిలే), 8-00 అం-వా, 8-15 హిం-వా. 8-30 యశోదాబాయి, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నతపాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 సుగమ్‌సంగీత్, 1-15 యశోదాబాయి: ఖయాల్, 1-30 వాద్యగోష్ఠి సిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు విలవలె, 2-10 ఉ.వా, 2-20 హైదరాబాదు విలవలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని, 6-30 నగరవాణి, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు సుగమ్ సంగీత్, 7-30 ఆటలజైకి (ఉర్దూ), 7-45 రేడియో వార్తా వాహిని, 7-55 విరామ సంగీతం, 8-00 టాగూర్ శతవార్షిక జయంతి కార్యక్రమము (హిందీ) సమర్పణ: రామమూర్తి "రేణు" 8.10 విరామ సంగీతము, 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-25 విరామ సంగీతం, 8-30 డొక్కా శ్రీ రామమూర్తి, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 శాంతినికేతన్: (ఢిల్లీ నుండి కిలే), 10-05 సారధీ వారి కుంకుమరేఖ రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

హాయిదాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 11-40 హైదరాబాదు ఎవలె, 12-10 వేణువు:నిలయ విద్వాంసుడు, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 సి. వరలక్ష్మి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-45 హైదరాబాదు ఎవలె, 8-00 గానవహరి, 8-15 హైద్రాబాద్ ఎ వలె, 9-15 సి. వరలక్ష్మి, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని: రంగరాజ ప్రబోధం, రామచంద్రి శతకం, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 డి. పాండురంగ రాజు, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా. 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం, 11 40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి కిలే), 12-10 వేణువు: నిలయ విద్వాంసుడు, 12.30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి కిలే). 1-00 పేరంటం, 1-30 లలిత సంగీతం వింజమూరి సరస్వతి, ఎన్. గోపాలరత్నం, 1-50 తె-వా. 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని (హైద్రాబాద్ నుండి కిలే), 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-45 రేడియో వార్తావాహిని (హైద్రాబాద్ నుండి కిలే), 8-00 డి. పాండు రంగ రాజు. 8 30 ఉభయ కుశలోపరి శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-45 ఫిల్మ్ సంగీతం, 9-00 అం-వా, 9-15 మధుర మణిఅయ్యర్, 9-30 ఢిల్లీ నుండి కిలే, 10-05 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం (హైద్రాబాద్ నుండి కిలే). 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

అసెంబ్లీ సమీపంలో నిషేధాజ్ఞలు

హైదరాబాదు, ఆగస్టు 6

ఆంధ్రప్రదేశ్ శాసనసభా భవనానికి అరమైలుచుట్టూ ఎట్టినభలు, ప్రదర్శనలు జరుగరాదని నిషేధిస్తూ నగర పోలీసు కమిషనర్ ఉత్తర్వు చేశారు. ఈ నిషేధాజ్ఞలు ఆగస్టు 7 ఉదయం నుండి 12వ తేదీ అర్ధరాత్రి వరకు అమలులో ఉంటాయి.

దేశీయ పద్ధతులపై వైద్య విద్యా పునరుద్ధరణకు

డా॥ రాధాకృష్ణ ఉద్బోధ

కాకినాడ, ఆగస్టు 6

ప్రస్తుతప్రపంచంలో మిక్కుటమౌతున్న ఆధ్యాత్మిక అస్తవ్యస్తాలను సరిదిద్దడానికి వైద్య విద్యా పద్ధకం పునరుద్ధరించబడి దేశీయ పద్ధతిని క్రమపరచబడాలని తాత్కాలిక రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ అన్నారు.

మొన్న ఆయన 20 లక్షల ఖర్చుతో నిర్మింపబడే రంచాచార్య వైద్య కళాశాల భవనాలకు యిక్కడ శంకుస్థాపన జరిపారు. భారతీయ వైద్య విధానంలో వ్యక్తి రోగ చికిత్సపట్ల కన్న వ్యక్తికి ఆరోగ్య స్థాయి కల్పించడంపట్ల ప్రాధాన్యం చూపబడిందని డా॥ రాధాకృష్ణ పేర్కొన్నారు.

వైద్య విద్యా సంఘ డైరెక్టర్ డా॥ ఎం. వి. కృష్ణారావు నివేదిక సమర్పించారు. ఈ కాలేజిలో ఏటా 150 మంది విద్యార్థులకు స్థానం ఉంటుంది.

నిన్న డా॥ రాధాకృష్ణ కాకినాడ నుండి రైలులో విజయవాడకు వచ్చి అక్కడినుండి గన్నవరం విమానాశ్రయము చేరి పుష్పక విమానంలో మద్రాసు వెళ్ళారు.

బట్టిసర్వార్ గాంలో నూతన పాఠశాల భవన ప్రారంభం

ఆదిలాబాదు, ఆగస్టు 6

ఆదిలాబాదుజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ రంగారావు పల్సికర్ జులై 31 న బట్టి సర్వార్ గాం గ్రామములో మూడు గదుల నూతన పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం జరిపారు. పాఠశాల భవనాన్ని 8000 ప్రజా విరాళాలతో నిర్మించబడింది. పాఠశాలకు ఆనుకొని క్రీడా స్థలము కూడ యేర్పాటు చేయబడింది. సమావేశములో పరిషత్ అధ్యక్షులు పుపన్యసిస్తూ విద్యా ప్రాముఖ్యతను వివరించారు. తలిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు అంపాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

గ్రూపు సంఘాల రద్దు నిర్ణయాన్ని అమలుపరచాలి

మహబూబ్‌నగర్ గీత పారిశ్రామికుల సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, ఆగస్టు 6

"తెలంగాణ ప్రాంతములోను మహబూబ్‌నగర్ గ్రూపు గీత పారిశ్రామిక సహకార సంఘం మాదిరిగానే, గీత కార్మికులకు అన్యాయం జరుగుతున్నందుకు తెలంగాణ ప్రాంతములోని 14 గ్రూపు సహకార సంఘాలను రద్దుచేస్తు ప్రభుత్వం ప్రకటించినది. కాని కొందరు అభివృద్ధి నిరోధకులు ప్రభుత్వ సదుద్దేశమైన చర్యను వ్యతిరేకిస్తూ తమ స్వార్థాన్ని కప్పి పుచ్చుకొని అమాయక గీతకార్మికుల పేరుతో ప్రభుత్వాన్ని మోసంచేయ జూస్తున్నారు. కాబట్టి ప్రభుత్వము 14 గ్రూపు సంఘాలను రద్దుచేసి గ్రామాలకు సంఘాలు యేర్పాటుచేసి గీత కార్మికులకు న్యాయంచేకూర్చాలని గ్రూపు సంఘాల పేరుతో ముస్తాబర్లు చేయుచున్న పైరవీకి లొంగిపోకూడదని, వారి అక్రమమైనఆందోళనమ ఖాతర్ చేయాలని ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకున్న నిరశన వ్రతం పూనుతానుని మహబూబ్‌నగర్ జిల్లా గీత పని వారల సంఘాధ్యక్షులు శ్రీ పి. బాలకిష్టయ్యగారు ఒక పత్రికాప్రకటనలో తెలియజేశారు.

మెర్సీ నదికి కొత్త వంతెన

లండన్, ఆగస్టు 6

ఇంగ్లండ్‌లో మెర్సీ నదికికొత్తగా నిర్మించిన హైటెవెల్ వంతెన ప్రారంభోత్సవం ఇటీవల జరిగినది. ఈవంతెన స్తంభాల మధ్య దూరం 1,628 అడుగులు ఆస్ట్రేలియాలో సిడ్నీహార్బర్ బ్రిడ్జిస్తంభాల మధ్యదూరము 1,650 అడుగులు; న్యూయార్క్ బాయిన్ బ్రిడ్జి స్తంభాల మధ్యదూరం 1.552 అడుగులు. తరువాత మెర్సీ వంతెనయే పెద్దది.

ఈ వంతెన నిర్మాణానికి పౌ 30,00,000లు అయినది. రన్ కారన్, వైడ్నెస్ పారిశ్రామిక నగరాలనూ, ఛెషైర్, లాంక్‌షైర్ కౌంటీలనూ కలుపుతున్నది. నిర్మాణానికి అయిదు సంవత్సరాలు పట్టినది.

బావిలోపడి కార్మిక స్త్రీ మృతి

సికింద్రాబాద్, ఆగస్టు 6

సికింద్రాబాద్ చిల్కలగూడా వాకర్ టౌన్‌లోగల ఒక బంగళా యందుగల బావికి చుట్టు గోడకట్టడానికై పనిచేయుచున్న వారిలో దుర్గమ్మ అను ఒక పనిమనిషి నిన్న కాలు జారి బావిలోపడిపోయి ప్రాణాన్ని కోల్పోయింది. పోలీసులుపంచనామా చేశారు.

గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తిసౌకర్యాల విస్తరణ

నల్గొండలో రెండవ ప్రణాళికా లక్ష్యాల అధిగమనము

నల్గొండ, ఆగస్టు 6

నల్గొండజిల్లాలో రెండవ ప్రణాళికాకాలంలో మొత్తం 22 గ్రామాలకూ, పట్టణాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు విస్తరించడానికి తలపెట్టబడగా, లక్ష్యాన్ని మించి 55 గ్రామాలకు యీ సౌకర్యాలు కలుగజేయడం జరిగింది. వ్యవసాయాభివృద్ధికై నీటి పారుదలకు ఉపయోగించే బావులకు విరివిగా విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నారు. నిజాంసాగర్ జలవిద్యుచ్ఛక్తి పథకం, రామగుండం ధర్మల్ పథకం మాచ్‌కండ్ జలవిద్యుచ్ఛక్తి పథకాల వల్ల యీ జిల్లాకు విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతుంది రెండవ ప్రణాళికాకాలంలో భువనగిరి, సూర్యాపేట, కోదాడలలో వాలుగు సబ్‌స్టేషన్లు తెరిచారు.

సూర్యాపేట పంచాయతీ సమితి

సూర్యాపేట పంచాయతీసమితిలో 77,725 జనాభాతోకూడిన 55 గ్రామాలు, 34 గ్రామ పంచాయతీలు వున్నాయి. సమితిని స్థాపించినవెంటనే ఫ్లాకుసిల్బంది. సభ్యులు గ్రామస్తుల అవసరాలను గూర్చి తెలుసుకోవడానికి ప్రత్యేకంగా కృషిచేశారు.

అధికాహారోత్పత్తికి ప్రాధాన్యత ఇస్తూ సమీకృత అభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించారు. 18,792 మణుగులు ఎరువులు, 4000 మణుగుల మేలిరకం విత్తనాలు 18 ఆధునికవ్యవసాయ పనిముట్లు పంచిపెట్టారు. 1,822 ఎరువుగుంటలు త్రవ్వారు.

మారుమూల గ్రామాలకుసైతం వైద్య చికిత్సా సౌకర్యాలు కల్పించడానికీ, పశుజాతిని పెంపొందించడానికీ విభిన్న పథకాలు అమలుపరిచారు.

సూర్యాపేటలో కీలక గ్రామ కేంద్రాన్ని తెరిచారు. బాలెంల, పట్టిఖమ్మంపాడు, నిమ్మికల్లు, తిరుమలగిరి అనాజ్‌పురం, ఇమాంపేటలలో దీనికి ఆరు ఉపకేంద్రాలు వున్నాయి. చేకుమట్లలో కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాన్ని కూడా నెలకొల్పారు. గ్రామసేవకుల కార్యస్థానాలకు పశువుల ప్రథమచికిత్సా పెట్టెలను పదింటిని సరఫరాచేశారు. మేలిజాతి పశువుల ఉత్పత్తిని సబ్సిడీపద్ధతిమీద రెండు ఆబోతులు సరఫరాచేశారు. 2,787 పశువులకు విత్తులు కొట్టారు.

పారిశ్రామిక సహకార సంస్థను తొమ్మిదింటిని తెరిచారు. వాటికి ఆర్థిక సహాయం కింద రు. 27,000 లు లభింపజేశారు. వడ్రంగుల నిమిత్తమై సూర్యాపేటలో సమిష్టి సౌకర్య కేంద్రాన్నొకదానిని ఏర్పాటు చేశారు.

పెనుబాడు గ్రామంలో ఒకప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెరిచారు. దీనికి గ్రామస్తులు రు. 10,000 ల మొత్తం, రెండుఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారు. 5,249 సభ్యులతోకూడుకున్న 102 సహకార పరపతి సంఘాలు ఇక్కడ వున్నాయి. ఋణాల క్రింద రు. 2.17 లక్షల మొత్తం పంపిణీ చేయబడినది.

నూతన పాఠశాలలు

ప్రాథమిక విద్యావిస్తరణ పథకం క్రింద పంచాయతీ సమితికొత్తగా 10 ప్రాథమికపాఠశాలలు తెరిచింది. వీటికి రు. 3,000 ల మొత్తాన్ని ప్రజలువిరాళంగా ఇచ్చారు. ఆనాజ్‌పురం, బీబీగూడ, మాచారం, సింగారెడ్డిపాలెంలో మధ్యాహ్నభోజన పథకాన్ని అమలుపరిచారు.

సాముదాయిక రేడియో సెట్టులు

1958-59 వ సంవత్సరంలో అమలు పరిచిన రబ్బీ ఉద్యమం కాలంలో నల్గొండజిల్లాలోని వెలుగుపల్లి, మామిళ్ళగూడెం, మాచారం, సింగరెడ్డిపాలెం గ్రామరైతులు ఆహారధాన్యాలు అధికంగా పండించినందుకు గ్రామానికొకటి చొప్పున 4 రేడియో సెట్టులు బహుమతిగా యివ్వబడినవి. రెండవ పంచవర్ష ప్రణాళికాకాలంలో 277 కమ్యూనిటీ రేడియో సెట్టులు నెలకొల్పబడినవి. మూడవ ప్రణాళికాకాలంలో యింకా 175 రేడియో సెట్లు నెలకొల్పే ప్రతిపాదనలువున్నవి.

మూడవ ప్రణాళికా ఆఖరు వరకు జిల్లాలో 75 శాతం గ్రామపంచాయతీలు రేడియో సెట్లు పొందుతాయి.

అభివృద్ధి పనులు

1960-61 లో నల్లగొండ జిల్లా పరిషత్, 18 గ్రామీణ రోడ్డులు, 9 పాఠశాలల భవన నిర్మాణాలు 64 మంచినీటిబావుల త్రవ్వకం పనులు చేపట్టింది. దీనికి రు. 8.43 లక్షల ఖర్చు కాగలదని అంచనా. వీటిలో 20 మంచినీటిబావుల త్రవ్వకాలు, యీదులూరు, తురకపల్లిలో 2 పాఠశాల భవనాల నిర్మాణం పూర్తయింది. తక్కిన పనులుకూడా దాదాపుపూర్తి కావస్తున్నవి. ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. యీక్రింద తెల్పిన రోడ్డు పనులు చాలా ప్రధానమైనవి.

దుబ్బాకనుండి మునిపంపులరోడ్డు, జీడిక పల్లి నుండి అనంతారంరోడ్డు, మేడిపల్లినుండిఅనంతారం, రు.60,000 ల మొత్తం వీటి నిర్మాణానికై ఖర్చు అవుతుంది కొత్త రోడ్లు వేసేటందుకు వున్నరోడ్లను బాగుచేసేటందుకై, నల్లగొండ జిల్లాలోని మొత్తం 18 పంచాయతీ సమితులకుప్రభుత్వం రు.68,742 మంజూరు చేసింది

హుజూర్ నగరంలో గ్రామీణ గిడ్డంగి

హుజూరు నగరము సహకార మార్కెటింగ్ సంఘం రు. 8 75) ల ఖర్చుతో ఒక గ్రామీణ గిడ్డంగిని హుజూరు నగరములో నిర్మించుటకు తలపెట్టింది. రైతులు తమ ధాన్యాన్ని మంచి ధరవచ్చే వరకు యీగిడ్డంగిలో నిల్వచేసుకోవచ్చు. అంతేగాక మార్కెటింగ్ సంఘం గిడ్డంగిలో నిల్వచేసిన ధాన్యంపై కొంత అప్పుకూడా రైతులకు ముందు యిస్తుంది. 1961 జూన్ నెలాఖరు వరకు వివిధ సహకార పరపతి సంఘాలలో 250 మంది క్రొత్త సభ్యులు చేర్చుకోబడ్డారు. నల్గొండ సహకార కార్యాలయం 1961 జూన్ నెలాఖరు వరకు అప్పుల రూపంగా మొత్తం రు 3 00 లక్షలు యిచ్చింది.

పొదుపు పథకం

1960-61 సం. లో నల్లగొండ జిల్లాలో 25 లక్షల రూపాయలు జాతీయ పొదుపు ఉద్యమంద్వారా వసూలు చేయాలని నిర్ణయించబడింది. అందులో యిప్పటికి రు. 1.26 లక్షల మొత్తము బహుమతి బాండ్లు చిన్న మొత్తాల పొదుపుద్వారావసూలైంది. పేద ప్రజలు కూడా పొదుపుచేసేటందుకు వీలుగా ఒక రూపాయి పొదుపు ఉద్యమం ప్రారంభించబడింది. 1961 జూలై నెలలో యీ పథకము క్రింద రు. 1110 లు వసూలైనవి. 1960-61 లో నల్గొండ జిల్లాలో రు. 1 4 లక్షలు జాతీయ పొదుపు పథకము ద్వారా వసూలైనవి.

పాణిజ్య వాసపారాలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఆగస్టు 5

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు		
పాలకుర్తి బియ్యం	57-50	62-50
గుజ్జులు ,,	62 50	64.00
నెం 19 రెంబర్లు	53-50	62-50
దొడ్డు బియ్యం	56-00	57-75
గర్కలు	54-00	57-00
నానకరాలు	62-00	64 00
బంగారుతీగెలు	65-00	67-00
గొట్టెబియ్యం	52-00	54-00
24 రెంబర్లు	65-00	67-00
ఎస్.కె.కె. బియ్యం	64-00	65-50
కొత్త సాంబర్లు	66-00	75-00
పాతసాంబర్లు	69-00	77-00
కుసుమబియ్యం	60-00	62-00
వచ్చకొన్నలు	82-00	83-50
చప్పకొన్నలు	85-00	87-50
తెల్లకొన్నలు	38-50	40-50
పసుపు	118-00	121-00
కందులు పెద్దవి	43-00	46-00
కందులు చిన్నవి	36.00	38-75
మినుములు	58-00	60-00
సెనగలు	45-00	48.00
పెసలు	50-00	54-00
వులవలు	35-00	35-50
బెల్లం	28.00	39-00
మిరపకాయలు	80-00	140-00
చింతపండు	55-00	94-00
ఎల్లిగడ్డ	65 00	78-00
వుల్లిగడ్డ	25 50	28.50
తెల్ల నువ్వులు	140-00	160-00
ఆముదాలు	65 00	67-00
ధనియాలు	85 00	90.00
కుసుమలు	50.00	54-00
యిలాతిపల్కు-పెద్దది	117-00	120-00
యిలాతికాయ నం॥18	82-00	90-00
బన్సి గోధుమలు	55.00	59-00
శర్బతి గోధుమలు	48-00	55-00
పత్తిగింజలు	80-00	87-00
కందిపప్పు పెద్దది	59-00	61-00
కందిపప్పు చిన్నది	53-00	55-00
సెనగపప్పు	49-00	55-00
మినుపపప్పు	74-00	77 00
పెసరపప్పు	72-00	77-00
పల్కునూనె 10 కిలో	22-00	
కల్నిపిండి	24-00	24-18
అనుములు	41-00	46-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువ్రాయించినాము. గిట్టినవరకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

ప్రకటన

డ్రాఫ్ట్సుమన్ ఉద్యోగమునకు దరఖాస్తులు ఈ క్రింది అర్హతగలవారి నుండి హైదరాబాదు ఆబిడ్‌రోడ్డులో యున్న డిపార్టుమెంటు ఆఫ్ మైన్సు అండ్ జియాలజి, ఆంధ్రప్రదేశ్ కోరుచున్నది.

దరఖాస్తుదారులు డైరెక్టరు, డిపార్టుమెంటు ఆఫ్ మైన్సు అండ్ జియాలజి, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి తేది 31-8-61లోగా తమ తమ దరఖాస్తులు దాఖలు చేయవలెను.

అర్హతలు:-

దరఖాస్తుదారుని వయస్సు తే 1-7-61 కి 30 సం॥ లు మించి యుండరాదు.

(1) మెట్రిక్యులేషన్ ప్యాసు అయిన వారుగాని, వారికి సరిపడు మరే యితర పరీక్షలోనైనా ప్రతీ సబ్జెక్టులోను కనీసపు మార్కులు అనగా ఆంధ్రప్రదేశ్ జనరల్ రూల్స్ స్టేట్ సబార్డినేటు సర్వీసు రూల్సు షెడ్యూలులో వివరించిన మార్కులు తెచ్చుకున్నవారై యుండవలెను.

(2) అనుమతి పొందిన కళాసంస్థ (Art Institute) నుండి డ్రాయింగులో డిప్లొమా (Diploma) పొంది వుండవలెను.

(3) ఎలెవు డ్రాయింగులోను, కాంటూరింగులోను పూర్వపు అనుభవము వున్నవారికి "ప్రిఫెరెన్సు" ఇవ్వబడును.

జీతము:-

రూ. 75-3-105-4-125-5-150 మరియు రూల్సు ప్రకారము వచ్చు ఎలవెన్సులు.

ప్రొబేషన్ కాలం:-

ప్రొబేషన్ కాలం ఒక సంవత్సరం. పైపేర్కొన్న అర్హతగల వారిలో వెనుకబడివున్న (Backward class) జాతులు వారికి, షెడ్యూల్డు జాతులు వారికి, షెడ్యూల్డు ట్రైబ్సువారికి ప్రిఫరెన్సు (Priference) ఇవ్వబడును. పై ఉదహరింపబడినవారు లేనిపక్షమున ఇతర జాతులనుండి ఎన్నుకొనబడును. దరఖాస్తు దారులు వారివారి సొంత ఖర్చులతో ఇంటర్వ్యూకుగాని పోటీపరీక్షకుగాని హైదరాబాదు ఆబిడ్ రోడ్డులోయున్న ఆంధ్రప్రదేశ్ డైరెక్టరు ఆఫ్ మైన్సు అండ్ జియాలజీ వారి కార్యాలయమునకు వారి వారి స్వంత ఖర్చులతో హాజరు కావలెను.

వేలం ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రభుత్వానికి చెందిన యీ క్రింద పేర్కొన్న మిగులు శకటాలను 1961 ఆగస్టు 16వ తేదీన ఉదయం 10 గంటలకు వేలం వేస్తుంది. ఇందుకొరకుగాను నియమించబడిన ప్రభుత్వ ఆక్షనీర్ వేలం నిర్వహిస్తారు.

క్రమ సంఖ్య	కార్ మేక్	రిజిస్ట్రేషన్ నెంబరు.	మోడల్
1.	ఫోర్డ్‌వాగన్	ఎపి ఎక్స్ 3626	1947
2.	ఫోర్డ్‌వాగన్	ఎపి ఎక్స్ 3633	1946-47
3.	స్టూడిబేకర్	ఎపి ఎక్స్ 3629	1947
4.	స్టూడిబేకర్	ఎపి ఎక్స్ 3947	1947
5.	స్టూడిబేకర్	ఎపి ఎక్స్ 3991	1947
6.	బ్యూక్	ఎపి ఎక్స్ 8011	1947
7.	స్టాండర్డ్ వ్యాన్‌గార్డ్	ఎపి ఎక్స్ 7524	1952
8.	ఓల్డు మొబైల్	ఎపి ఎక్స్ 8018	1947

1. హైదరాబాద్: సైఫాబాద్‌లోని వ. వర్క్స్, వర్క్‌షాపులు, స్టోర్లు ఆవరణలో ప్రభుత్వ ప్రతినిధుల సమక్షంలో యీ వేలం జరుగుతుంది.
2. వేలంలో పాడదలచినవారు వేలం సమయంలో హైదరాబాద్‌లోని వ. వర్క్స్, వర్క్‌షాపులు, స్టోర్లజనరల్ సూపరింటెండెంటువద్ద రు. 500 లను బయానా మొత్తంగా డిపాజిటు చేయవలెను.
3. వేలంలో వెగ్గినవ్యక్తి అంగీకరించబడిన మొత్తాన్ని పూర్తిగా అక్కడనే రొక్కంగా చెల్లించి శకటాన్ని భాగ్యతీసుకున్న తర్వాత వర్క్‌షాపునుంచి తీసుకొని వెళ్ళవలెను.
4. వేలం జరగడానికిముందు మూడు రోజులలో (సెలవులు మినహా) ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 4 గంటలవరకు ఎప్పుడైనా శకటాలను తనిఖీ చేసుకోవచ్చును. శకటాలను పైనతెలిపిన ఆవరణలో ఉంచుతారు.
5. వేలం అమ్మకానికి సంబంధించిన ఇతర షరతులు, నిబంధనలను యీ క్రింద సంతకం చేసినవారి కార్యాలయంనుంచి పనిరోజులలో, ఆఫీసు వేళలలో తెలుసుకొన వచ్చును.

(ఎస్. జి. మాధవన్)

జనరల్ సూపరింటెండెంటు, వ. వర్క్స్ వర్క్ షాపులు, స్టోర్లు, హైదరాబాద్.

రచయితలకు సూచన

పుస్తకములను తప్పులులేకుండ దిద్ది, సరసమైన ధరకు చక్కగా అచ్చువేసి, వాయిదా ప్రకారము ఇచ్చెదము. ఈ సదవకాశమువలన లాభము పొందండి.

మేనేజరు

గోలకొండ పత్రిక,

హైదర్‌గూడా రోడ్, హైద్రాబాద్.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,

గోలకొండ పత్రిక.

హైదాబాద్ పిలుపు

మీ బాధల నివారణ కొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, నిసన్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైద్రాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-30గం॥) 11 తేది ఉ॥ 7-30 నుండి 12-30, సా॥ 4-0 నుండి 6-0 గం॥

తాజ్‌మహల్ హోటల్, టంగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

నగర వార్తలు

ఆర్. టి. సి. కాలనీలో ఫస్టు ఏడ్ తరగతి

ఆర్. టి. సి. కాలనీ సంక్షేమ సంఘాధ్వర్యమున ఫస్టుఏడ్ తరగతి ప్రారంభింపబడింది. సెంయిటు జాన్ అంబులెన్సు రెడుక్రాసు సంఘానికి చెందిన శ్రీ హనుమంతరావు నడుపుచున్న యీ తరగతికి 20 మంది పైగా హాజరగుచున్నారు.

సంస్కృత తరగతులు

హైద్రాబాదు సంస్కృత భాషా ప్రచార సమితి ఆధ్వర్యమున ప్రథమ, మధ్యమ, ఉత్తమ, ప్రవీణ తరగతులు బాలురకొరకు వివేకవర్ధనీ కళాశాలలోను, బాలికలకొరకు చాదర్‌ఘాటు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలోను పతి రోజు సాయంత్రం 5-15 నుండి వరకు మరియు 4 నుండి 4 406 వరకు నిర్వహింపబడుచున్నవి

హిందీ ప్రారంభిక పరీక్షల ప్రమాణ పత్రములు

గత ఫిబ్రవరిలో జరిగిన దక్షిణ భారత హిందీ ప్రచారసభ హిందీ ప్రారంభికపరీక్షలు ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాషల పత్రములు ఈనెల 12 వ తేదీలోగా ఆయా కేంద్రసంచాలకుల వద్దకు పంపబడును. పరీక్షార్థులు తమ ప్రమాణ పత్రములను ఆయా కేంద్ర సంచాలకులనుండి పైతేదీ తరువాత పొందవలెను.

ప్రకటన

డిస్ట్రిక్టుకోర్టు ఖమ్మం వారి అనుమతి ననుసరించి ఊట్కూరి నారాయణరావు అడ్వొకేట్ దస్తరంనుంచి.

O. P. No. 61/2/61

1. కొత్తగుండ్ల మాధవరావు
2. ,, లక్ష్మీనారాయణ
3. ,, ప్రమీల
4. ,, భాస్కరరావు
5. ,, కమలాకుమారి
6. గుండా వరలక్ష్మి

} పిటిషనర్లు మైనర్లయినందున తల్లి అన్నపూర్ణమ్మ గార్డియన్ గారు.

ఎదరి

1. కొత్తగుండ్ల అంజనేయులు
2. ,, జనార్దనరావు
3. కొంతేటి సరోజిని
4. స్టేట్ బ్యాంక్ కొత్తగూడెం

రెస్పాండెంట్లు మైనరు - పోషణకర్త- మేనమామ కొప్పు రాజయ్య సా॥ ఖమ్మం ద్వారాను.

చార్ల పిటిషన్ నెక్షను 877. ఇండియన్ వారసత్వ చట్టము ననుసరించి పైన ఉదహరించబడిన అన్నపూర్ణమ్మ- తన భర్త మరియు మైనర్లకు లేటు తండ్రి అయిన రాధాకృష్ణమూర్తి, స్టేట్ బ్యాంక్, కొత్తగూడెంలో చనిపోయినప్పుడు తన భాగాన జమవుచిన నగదు మింజములె- పైపార్టీలు మధ్యవర్తులద్వారా పంచుకొనగా మైనర్లకు వాటారూపకముగా రాబడిన రూపాయలు పదివేలు- తల్లి అన్నపూర్ణమ్మ తిరిగి తీసికొనుటకై పిటిషన్ డిస్ట్రిక్టుకోర్టులో పిటిషన్ జరిపినందున అందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయునదేమనగా-

యీ కోర్టువారు నిర్ణయించిన తేది D/ 28-8-61నాడు 10-30 గం॥లకు పై కోర్టువారియెదుట హాజరుపడి అభ్యంతరమయిన యెడల తెల్పుకొనవలయును. అట్లా హాజరుకాని పక్షమున పిటిషన్ రీతి ప్రకారం పరిష్కరించి సర్టిఫికెటు అన్నపూర్ణమ్మకు యివ్వబడును పై తేది అనంతరం యే అభ్యంతరములు చెల్లనేరవు.

డిస్ట్రిక్టు కోర్టువారి అనుమతి ననుసరించి
ఊట్కూరు నారాయణరావు
అడ్వొకేటు- ఖమ్మం, మైనర్ పిటిషనర్ పక్షమున.

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత "గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మిసైజు 187 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు- నవల (తెలుగు అనువాదము) డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
లక్షీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

అమెరికన్ దేశీయ, విదేశాంగ విధానాలు

కారుణ్యంతో నిండినవని రాయబారి గాల్‌బ్రెత్ వివరణ

బొంబాయి, ఆగస్టు 6

అమెరికా రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రెత్ ఆగస్టు 3 న బొంబాయిలో మాట్లాడుతూ, అమెరికా కొత్త ప్రభుత్వము అనుసరించే జాతీయ విధానాలే దాని విదేశాంగ విధానానికి ప్రతిరూపమనీ, దేశీయ అవసరాలపట్ల ప్రదర్శించే శ్రద్ధనే విదేశ సంబంధాల విషయంలో కూడా ప్రదర్శిస్తుందనీ వక్కాణించారు.

ఇక్కడ గ్రిన్స్ హోటల్ లో ఇండో-అమెరికన్ సొసైటీ తనకు సన్మానం జరిపిన సందర్భంలో రాయబారి పైవిధంగా చెప్పారు. ఈసొసైటీ శాశ్వత అధ్యక్షులు సర్ హెచ్. పి. మోడి గాల్‌బ్రెత్‌కి స్వాగతము చెప్పారు. అమెరికాలో మాజీ భారత రాయబారి ఇండో అమెరికన్ సొసైటీ కార్యనిర్వాహక అధ్యక్షులు అయిన శ్రీ జి. ఎల్. మెహతా, కార్యదర్శి శ్రీ కె పి భగవత్ మహారాష్ట్రగవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ ప్రభృతులు ఈ సన్మానోత్సవానికి హాజరైనారు.

శ్రీ గాల్‌బ్రెత్ తన ప్రసంగంలో "కెనెడి ప్రభుత్వములో తాను పదవిని కోరుకున్నా వచ్చే అవకాశము ఉన్నప్పటికీ, నేను హృదయ పూర్వకంగా ఆశించినది భారతదేశంలో రాయబారి పదవినేనని చెబితే అతిశయోక్తిగా ఉంటుందేమో" అన్నారు.

భారత - అమెరికా సద్భావసంబంధాలు నిరంతరంగా బాగా అభివృద్ధి చెందుతున్న సమయంలో తాను ఇండియాకి రావటం జరిగిందని చెబుతూ, శ్రీ గాల్‌బ్రెత్, "ఈసంబంధాలుఇట్లా కొనసాగటానికి తోడ్పడటమే నావిధి" అన్నారు.

అమెరికా విదేశాంగ విధానాన్ని ప్రస్తావించి రాయబారి గాల్‌బ్రెత్ విదేశాంగ విధానం ఎప్పుడూ మారుతూ ఉండేది కాదు. దీనిలో అనుకోని ఆకస్మిక మార్పులేవీ రావు అన్నారు. కాకపోతే ప్రభుత్వాలు చేతులు మారినప్పుడు కార్యనిర్వాహణములో వ్యత్యాసాలు రావచ్చు. గత జనవరిలో అధికారం స్వీకరించిన కొత్త ప్రభుత్వపు ఆలోచనలో వచ్చినవనుకొనే కొన్ని మార్పులు ఉండవచ్చు అన్నారు.

ప్రభుత్వంప్రధానమయినవిగాభావిస్తున్న కొన్ని విషయాలను గురించి చెబుతూ శ్రీ గాల్‌బ్రెత్ కొత్త ప్రభుత్వం తన దేశీయాంగ విధానపు విస్తృత రూపాన్నే విదేశాంగ విధానముగా పరిగణిస్తున్నది అన్నారు.

ప్రెసిడెంట్ కూన్నెడ్డి ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడటానికిముఖ్యకారణం, స్వదేశీయుల మన్ననలను ఆయన పూర్తిగా మూరగొనగలగటమే ప్రపంచంఆయన్ను ఉత్తమోత్తమమైన పొరుగువానిగా పరిగణించటానికికారణం దేశంలో ఆయన మంచి పొరుగువాడిగా ప్రజల అభిమానాన్ని చూరగొన గలగటమే; అన్నారు శ్రీ గాల్‌బ్రెత్.

ప్రజా జీవితాన్ని ఉజ్జ్వలం చేసేది ప్రజా స్వామిక వ్యవస్థ. ఈ వ్యవస్థకు ప్రతిబింబాలే ఈకారుణ్యపూరిత వార్తానాలు అన్నారు శ్రీ గాల్‌బ్రెత్.

విదేశీ విధానానికి విస్తృతరూపమే విదేశాంగవిధానం అంటే స్వదేశీయుల సంక్షేమం పట్ల ఎంతటి శ్రద్ధ తీసుకుంటారో, విదేశాలవిషయములోకూడా అలాంటి ఆసక్తినే ప్రదర్శించటం, అన్నారాయన.

కొత్త ప్రభుత్వం విదేశ సహాయ కార్యక్రమంలో తీసుకొన్న ముఖ్య చర్య ఇది. వర్తమాన దేశాల ఆర్థికాభివృద్ధిపట్ల అమెరికా ఆసక్తికి ఇది ప్రబల నిదర్శనం అన్నారు.

భారత విదేశాంగ విధానాన్ని ఇండియా సొంత విషయంగా అమెరికా పరిగణిస్తున్నది. అట్లాగే ఆర్థిక జీవన వ్యవస్థ విషయంలో కూడా అమెరికా సంకుచిత పిడివాద వైఖరిని అవలంబించదు. అంటూ రాయబారి ఇట్లా వక్కాణించారు

ఆర్థిక జీవన వ్యవస్థ విషయములో అనేక మార్గాలున్నవి. అమెరికా యాదృచ్ఛికంగా ప్రయివేటురంగము అధీనములో ఉండే వాణిజ్యపు బలము ద్వారానే అభివృద్ధి చెందగా, ఇండియాకు విస్తృతమైన, ప్రణాళికా బద్ధమైన ప్రభుత్వరంగంఆవశ్యకత ఉన్నది. ఇది దేశకాల పరిస్థితులను బట్టి ఉంటుందనిమాఅభిప్రాయం. ఇతర దేశాలు ఏ విధానాన్ని ఎంచుకోవాలి అనేవిషయం మీద కెనెడి ప్రభుత్వం కల్పించుకోదు".

మహబూబ్‌నగర్ దక్షిణ సర్కిల్ బ్యాంకులకు, సహకార సంఘాలకు ప్రభుత్వంచే 1,15,500 వాటాధనం

హైదరాబాద్, ఆగస్టు 6

మహబూబ్ నగర్ జిల్లా దక్షిణ సర్కిల్ గ్రామీణ బ్యాంకులకు, పెద్ద సహకార సంఘాలకు వాటాధనముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యింతవరకు రు. 1,15,500 మంజూరు చేసింది.

మానవ సేవకు అంకితం చేసిన

ఆర్మ్‌కో సంస్థ కార్మికుల ఆదర్శం

ఆర్‌మ్‌కో స్టీల్ కార్పొరేషనులో ప్రపంచ వ్యాప్తంగా పనిచేసే వేలాది స్త్రీపురుషులకు "ఆర్‌మ్‌కో ఫౌండర్స్ డే" లో ఒక ప్రత్యేకత ఉన్నది. వారి వ్యావృత్తిక రంగంలో దురదృష్టవంతులైన తోడి మానవులకు ఆరోజున వారంతా సహాయం చేస్తారు.

వ్యక్తిగతంగానో, లేదా సమష్టిగానో చేసే ఈ సేవా కృషిలో కేవలము ధనమే కాక శ్రమదానం కూడా ఉంటుంది. ఉదాహరణకు ఆర్‌మ్‌కో శ్రామికులు చేసిన కొన్ని సత్సహాయాలనుఇందు పొందుపరుస్తారు వారు పాఠశాలలు, ఆస్పత్రులకు దానంచేసేటందుకు పుస్తకాలను పోగు చేశారు. ఆట స్థలాల్లో క్రీడా పరికరాలను ఏర్పాటు చేశారు; పబ్లిక్ ఉద్యానవనాల్లో చెట్లు నాటారు. ఆస్పత్రిలో పడి ఉన్న తోటి శ్రామికునికి ఇంటికి రంగులు వేసి బాగుచేశారు; అనాథాశ్రమములోని బాలలను విలాసయాత్రకు తీసుకు వెళ్లి వచ్చారు.

ఒక్కొక్కప్పుడు ఆ "ఫౌండర్సు డే" ఉత్సవమునాడు చందాలు ప్రోగు చేసి చురుకైన పేద విద్యార్థికి ఉచిత విద్యార్థి వేతనము ఉస్తారు; ఇళ్ళు కాలిపోయిన కుంటుంబాలకు సామగ్రి సమకూరుస్తారు. పేదవారికి సహాయము చేసే ధర్మ సంస్థల వినియోగార్థము అన్న వస్త్రాదులను పంచిపెడతారు. ఆర్‌మ్‌కోలో పనిచేసే వారంతా జయంతి ఉత్సవము జరిపే ఆ వ్యక్తి 1942 లో మరణించాడు. ఆయనే జార్జి ఎం. వెరిటీ. 1900 లో తన 35వ ఏట అమెరికన్ రోలింగ్ మిల్ కంపెనీ అనే ఒక చిన్న సంస్థ ఇక్కడ స్థాపించి ఉక్కు రేకులు తయారుచేయ మొదలు పెట్టాడు. ఈ చిన్న సంస్థ ప్రవర్ధమానమై ఈ నాడు అమెరికాలోనూ ఇతర దేశాల్లోనూ డజన్లకొలది కర్మాగారాలనూ, కార్యాలయాలనూ, కలిగి ఉండి అమెరికాలోని ప్రముఖ ఉక్కు కంపెనీలో ఒకటిగా అభివృద్ధి చెందుతున్నది.

ప్రత్యక్ష పరిశోధన, నూతన పదార్థాల అభివృద్ధి తయారుచేసే విధానాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తూ వచ్చే ప్రతిఅవకాశాన్ని వినియోగించుకొంటూ ఎంతో తెలివి తేటలతో ఆ సంస్థను అభివృద్ధిచేసిన వెరిటీ చాకచక్యం వల్లనే ఆర్‌మ్‌కో పరిముఖ సంస్థగా స్థిరపడింది. ఆయన నైతిక సూత్రాల పట్ల అత్యంత శ్రద్ధ చూపేవాడు. ఆ వ్యక్తి వ్యాపార తత్వంలో కూడా నీతి నియమాలు ప్రముఖ స్థానం ఆక్రమించేవి. ప్రతి పరిశ్రమ కూడా వాడకముదార్లు, శ్రామికులు, ఏజంట్లు సమాజం ఈనాలుగువర్గాలకూ జవాబుదారీగా ఉండాలని ఆయన విశ్వసించే వారు. ఆ వ్యాపారము కొనసాగటం న్యాయమని వారంతా ఎప్పటికప్పుడు అనుకునేట్లు నిరూపిస్తుండాలని ఆయన భావించేవాడు.

జార్జి వెరిటీ తోటిమానవులకు చేదోడు వాదోడుగా ఉండటములో వ్యయ ప్రయాసలకు ఏ మాత్రము లెక్కచేసేవాడుకాడు. తన యంత్రాలయాల్లో పనిచేసేవారి పట్ల ఎంతో శ్రద్ధ తీసుకొంటూ వారి కష్టాలను స్వయంగా విచారించితీరుస్తుండేవాడు. మానవ విలువలకూ పనివాళ్ళ సంక్షేమానికీ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి తన వ్యాపారం పాగిస్తుండేవాడు.

వెరిటీ మరణానంతరం మిడిల్ టౌన్ యంత్రాలయంలోని అధికార్లు కార్మికులు కలిసి ఆయన స్మారక చిహ్నాన్ని నెలకొల్పాలనుకొన్నారు. కాని 1948 లో ఒక రోజున కొందరు శ్రామికులు మధ్యాహ్నపు పూట భోజనం చేస్తూ వెరిటీని గురించి మాట్లాడుకోసాగారు. ఆయన చేసిన సత్కార్యాలు, కార్మికుల సంక్షేమం కోసం ఆయన నిర్వహించిన ప్రముఖ పాత్రను గురించీ పొగడ నారంభించారు. ఆయన తమ స్నేహితుడనీ, ఆయనపేరు చిరస్థాయిగా నిలిచిపోయే కార్యమేమయినా చేయాలనీ వారు సంకల్పించుకొన్నారు. చివరకు ఒక 20 మంది సమష్టిగా అసంప్రెసిడెంటుకు ఒక ఉత్తరం వ్రాశారు.

సాధారణంగా ప్రతిచోటానిర్మింపబడే స్మారకచిహ్నాంకంటే, జార్జివెరిటీ జన్మదినం ఏప్రిల్ 22వతేదీని "ఆర్‌మ్‌కో ఫౌండర్స్ డే" గా పరిగణించి, నెలవు దినముగా ప్రకటించి, ఆనాడు అసంస్థల శ్రామికులందరూ తోటిమానవులకు సహాయం చేయటములో గడిపితే బాగుంటుందని ఆ ఉత్తరములో సూచించారు. ఇది "సజీవ స్మారక చిహ్నం"గా ఉంటుంది.

ఆ సంస్థవారు ఆ సూచనను అంగీకరించారు. 1944 లో తొలిసారి ఆర్‌మ్‌కో ఫౌండర్సు డే జరిపారు. దానిలో పాల్గొనాలని నిర్బంధం ఏమీ లేదు. వారి వారి ఉత్సాహం కొలది ఎవరయినా ఆరోజు జరిగే ఉత్సవాలలో పాల్గొని స్వచ్ఛంద సేవ చేయవచ్చును.

ఐచ్ఛిక సేవా భావాల్ని అందరూ శిరసావహించారు. సంస్థకార్మికులలో అది బాగావిస్తరించిపోయింది. ఏడాది కేడాది ఆ దినోత్సవ కార్యక్రమాలు మరింత ఎక్కువయినవి. ఆరు ఖండాలలోగల ఆర్‌మ్‌కోయంత్రాలయాలు కార్యాలయాలలోని వివిధ దేశాల స్త్రీ పురుషులందరు దాంట్లో పాల్గొంటున్నారు.

1960 లో నిర్వహింపబడిన అనేక పథకాలలో ఇవికొన్ని :

టోక్యోలోని ఆర్‌మ్‌కో టెక్కో వారు బౌద్ధ అనాథ శరణాలయము రిక్కిన్‌లోని చిన్నారి బాలికలనుసందర్శించి అక్కడ విందు చేశారు. డెస్కు దీపాలు, ఆహారం వడ్డించే పాత్రలను బహూకరించారు.

టెరూట్‌లోని ఆర్‌మ్‌కో స్త్రీ, పురుషులు టెయిల్ (టెబవాన్) లోని ఒక అనాథ శరణాలయం పిల్లలకు ఒక ఆట స్థలాన్ని ఏర్పాటుచేసి క్రీడాసాధనాలను కూడా సమకూర్చి ఇచ్చారు.

లెచ్‌వర్తు సిటీలోని 10 మందివృద్ధులకు సముద్ర తీరములో విరామ సమయం గడిపేటందుకు తగిన సదుపాయాలను ఇంగ్లండ్‌లో లండన్, లెచ్‌వర్తులోని కార్యాలయోద్యోగులుఏర్పాటు చేశారు.

సావోపోలో (బ్రెజిల్) లోని ఆర్‌మ్‌కో పని వాళ్ళు లార్ దిజీసస్ అనాథ శరణాలయం చుట్టూ కంచె నిర్మించిపెట్టారు. చిన్న భవనాన్ని నిర్మించారు, నేల చదును చేసి చెట్లు నాటారు. కూరగాయల తోట చేశారు. భవనాలకు రంగు వేశారు. ఆ విధముగా జార్జి వెరిటీ జయంతి ఆర్‌మ్‌కో వ్యక్తులకూ, వారికంటె కొంచెం తక్కువ అదృష్టం గల తోడి వారలకూ సంతోషదినముగాఏర్పాటు చేయబడింది.

—: వెర్నన్ ఛేజెల్

తూర్పుగూడెంలో యువజన సంఘ ప్రారంభం

ఆలేరు, ఆగస్టు 6

ఆలేరు సమితి తూర్పు గూడెము గ్రామములో గత మాసం 30 వ తేదీన యువజన సంఘం ప్రారంభించబడినది. ఉదయం ప్రభాతఫేరి ఆతర్వాత శ్రీ దూపటి నర్సయ్యగారిచే జాతీయ పతాక ఆరోహణతో కార్యక్రమము ఆరంభమయింది. ఈ సందర్భమున యేర్పాటుచేయబడిన బహిరంగసభకు శ్రీ కొమిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. రాంరెడ్డి, వి. ఎల్. డబ్లు. జనార్దనరెడ్డి బి. నర్సయ్య, సంఘ కార్యదర్శిగా ఉపన్యసించిరి. సంఘ కార్య నిర్వాహకవర్గ అధ్యక్షులుగ శ్రీ దూపటి రాజయ్య, ఉపాధ్యక్షులుగ అందెనరుసయ్య, కార్యదర్శిగ కాలచల్లాళయ్య సంయుక్త కార్యదర్శిగ వంగాల బుచ్చయ్య, కోశాధిపతిగ ఆలంపెల్లి వెంకటయ్య ఎన్నుకోబడినారు.

—...

బాలాజీ భవన్‌లో గౌడియ మఠాధిపతి ప్రసంగాలు

హైదరాబాదు, ఆగస్టు 6

కలకత్తాలోని శ్రీచైతన్య గౌడియ మఠ అధ్యక్షులు శ్రీశ్రీ త్రిదండి గోస్వామి శ్రీమత్ బి. డి. మాధవ్ గోస్వామి మహారాజ్‌గారి మహోపన్యాసాలు యీనెల 5, 6, 7 తేదీల్లో సాయంత్రములందు యిక్కడ హిమాయత్‌నగర్ లోని బాలాజీభవన్‌లో యేర్పాటు చేయబడినవి. నిన్నటి ఉపన్యాస సభకు శ్రీ రాజా బహదూర్ అరవముదయ్యంగార్ అధ్యక్షత వహించారు. యీరోజు రేపు జరిగే సభకు హైద్రాబాద్ మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

రాకపోకలు

వైద్య, ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి.వి.జి. రాజు ఆగస్టు 7వ తేదీసాయంత్రము బయలుదేరిఢిల్లి వెళ్తారు. ఆగస్టు 12 వ తేదీఉదయం తిరిగి హైదరాబాద్ వస్తారు. ఆగస్టు 14 వ తేదీ ఉదయము విశాఖపట్నం వెళ్లుతారు.

—

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, ఆగస్టు 6

బంగారము	140-75
ఆశోక్ చీపులు	141-00
సవరన్	94-00
వెండి 100 తు.	282-50
చిల్లర	2-37

లేఖావళి

రాజమండ్రిలో స్టేడియం స్థానే ఓపెన్ ఎయిర్ థియేటరా?

ఆర్యా!

రాజమహేంద్రవరంలోఅయిదు ఎకరాల నాగులచెర్వు ప్రాంతమును పూడ్చి బ్రహ్మాండమయిన స్టేడియము నాల్గయిదు లక్షల రూపాయలతో నిర్మించాలనీ, అనేక ప్రాంతాల నుండి వచ్చే క్రీడాకారులకు రాజమండ్రిని మజిలిగా నిర్మించాలనీ 7 సం॥ లుగా నడుస్తున్న పథకమును ప్రస్తుత కౌన్సిలు వారు మార్పు చేయుచున్నట్లు తెలుస్తోంది. స్టేడియంలో పెవిలియన్ నిర్మించాలనీ, ప్రేక్షకులకై గ్యాలరీ, బాల్కనీ, వివిధ వసతులగదులు ((క్రీడాకారులకు), ప్రేక్షకులకై కాఫీ, టి దుకాణాలు మొ॥నిర్మించాలనేవిస్తృత పథకం వుండగా, ప్రస్తుతం అక్కడ ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మించాలని యీ మధ్య కౌన్సిల్ తీర్మానం చేసింది. ఇది పురప్రజలకు, కళాకారులకు ఆశనిపాతంలా తగిలింది.

హైద్రాబాద్, విజయవాడ వంటి నగరాల తరువాత రాజమండ్రిలో 5లక్షల ఖర్చుగల భారీస్టేడియం పథకం వుండగా, ఆ స్థలంలో ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మించాలని తీర్మానించడం చూస్తే ప్రస్తుత కౌన్సిలు తాము ప్రజల మాట మరచి వారికోరికత్రోసి రాజనీ, స్టేడియం కట్టు ప్రతిపాదనలనే ఎవరు పెట్టవలసినట్లు ద్యోతకమవుతోంది. ఈమార్పువల్ల అసలు ప్లానులోను యితర విధాల అవాంతరాలు వచ్చి మొత్తం "స్టేడియం" అన్న మాటే మారిపోయేలా వుంది. ఇప్పటికే యీ విషయంలో ప్రజలలో ఆందోళన కలుగుతోంది. అందుచేత తిరిగి కౌన్సిలువారు యీ తీర్మానము విషయంలో పునరాలోచించి క్రీడాకారులకు, క్రీడాభిమానులకు - 7 సం॥ ల నుండి ఎదురుచూస్తున్న యీ స్టేడియం కట్టేవిషయంలో ఆశాభంగం కలిగించకుండా చూడాలనీ, ఆంధ్రా క్రీడాసంఘం, ప్రభుత్వం యీ విషయములో తగు ఆలోచనచేయాలనీ కోరుతున్నాము.

ఇట్లు,
రాజమండ్రి 6-8-61 } కె. నాగేశ్వరరావు.

—

చదువురానివోటర్లకుగుర్తు

ఆర్యా!

ఎన్నికలలో అభ్యర్థుల పేర్లను చదివి ఏదో ఒక అభ్యర్థి పేరు ఎదుట రబ్బరుస్టాంపును వేయవలెనని ఎన్నికల అధికార్లు సూచించినారు. ఎన్నికల్లో పాల్గొనువారిలో చాలామందికి చదువు రాదు. అభ్యర్థుల పేర్లను వారు చదువలేరు. అందువలన వారికి ఏమిచేయుటకు తోచదు. చదువురాని వోటర్లు అభ్యర్థిని ఏదైన ఒక గుర్తువలన తెలుసుకోగలరు. తమకిష్టమయినగుర్తు ఎదుట రబ్బరు స్టాంపును వారు వేయగలరు. దీనిని గమనించి అధికార్లు ఎన్నికల విధానమును సవరించవలెనని ప్రార్థన.

రామన్నపేట 6-8-61 | ఇట్లు జి. పుల్లయ్య

—

1954-55 లో తొలగింపబడిన వాలంటరీ ఉపాధ్యాయులు

ఆర్యా!

నేను గర్జనపల్లి తా॥ సిరిసిల్ల జిల్లా కరీంనగర్ గ్రామములో వాలంటరీ పాఠశాల ఉపాధ్యాయునిగా ప్రభుత్వమువారిచేత జనవరి 6-1952 నాడు నియుక్తుడనైతిని. క్రమముగా పని జేయుచు పైఅధికారుల మెప్పుబడసితిని. ఇట్లుండ నన్నుఫిబ్రవరి 26-1955 తేదీనాడు సర్వీస్ తక్కువయుండనే నెపంతో తొలగించారు. కానిఆతర్వాత 1955-56, 1956-57, 1957-58 వ సంవత్సరములలో తొలగించిన ఉపాధ్యాయులను మరల ఉపాధ్యాయులుగా తీసికొని వారికి కొంత గడువు నిచ్చి "మిడిల్" పాస్‌చేసి కొనాలని ప్రభుత్వమాదేశించింది. కాని 1954-55 లో తొలగించబడిన ఉపాధ్యాయులను ఉద్యోగముపై చేర్చుకొన నందున నావంటి పేద ఉపాధ్యాయు లెందరో కరువుకాలమునకుటుంబములతో నానాబాధలకు గురియగుచున్నారు. నేను యింతవరకెన్నియో దరఖాస్తులు యిచ్చినను వారు ఏవిధమైన శ్రద్ధతీసికొనలేదు. దయచేసి మా ఉపాధ్యాయులకు ఉద్యోగమిచ్చి గడువునొసంగిన మేమును "మిడిల్" పాస్‌చేసికొనగలమని విన్నవించుచున్నాము.

ఈవిషయమున ఉపాధ్యాయ సంఘమువారు శ్రద్ధతీసుకొనుటకై మనవి చేయుచున్నాము. ఇట్లు

ఎన్. వెంకట్ లక్ష్మణ్ రాజు
నామావురం—తేదీ 6-8-1961

చింతపల్లి ఎక్సైజ్ ఆఫీసర్‌కు వీడ్కోలు

చింతపల్లి, ఆగస్టు 6

చింతపల్లి ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీ పి. వి. రాజరత్నం తబాదిలా సందర్భములో ఆగస్టు 3 న వీడ్కోలు విందు ఏర్పాటు చేయబడినది. విందులో అధికారులు అనధికారులు పలువురు పాల్గొన్నారు.

సర్వీస్ కమిషన్ ఫలితాలు

క్రిమినల్, జుడిషియల్ సెక్షన్ పార్టు (1)

హైద్రాబాద్, ఆగస్టు 6

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 1961 జూన్ 12 నుండి 15 వరకు నిర్వహించిన క్రిమినల్, జుడిషియల్ సెక్షన్ పార్టు (1) ఫలితాలు దిగువ నీయబడినవి:

ద్వితీయ శ్రేణి :						206	11
508-ఎ	18	733	81	90	93		
94	99	800	2	7	11	15	
1233	45	48	61	64	65		
1647	69	73	75	84	86	91	
95	1710	12	13	14	18	19	
2289	2303	16	39	47	49	58	
3128	74	74-ఎ	77-ఎ	88	3205		
10	17-ఎ	18	19	23	26	28	
4311	46	47	54	57	59	64	
65	66	69	75	76	4871	84	
4903	4	15	18	20	22	25	
27	33	34	34-ఎ	35	36	38	
41	43	5299	5322	27	30		
39	41	43	37	48	56	5688	
89	90	95	98	5703	6198		
6203	4	10	13	14	6602		
27	37	56	63	67	70	75	
79-ఎ	82.						

క్రిమినల్ ప్రాసిజర్‌లో 2135 మాత్రమే ఉత్తీర్ణుడయ్యాడు. 4387 అభ్యర్థి ఫలితం తర్వాత ప్రకటింపబడును.

—

బొంబాయి గవర్నరుకు శ్రీ కెన్నడీశుభాకాంక్షలు

రాయబారి గాల్‌బ్రెత్ అందజేసిన వైనం

బొంబాయి, ఆగస్టు 6

ఇండియాలో అమెరికారాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రెత్, మహారాష్ట్ర గవర్నరు శ్రీప్రకాశకు యీనెల 2వ తేదీ ఉదయము ప్రెసిడెంటు కెనెడి వ్యక్తిక శుభాకాంక్షలను తెలియ పరిచారు.

గవర్నరు దర్శనము చేయడానికి ఆయన రాజభవన్‌కు వెళ్ళారు. వారి గోష్ఠిలో శ్రీగాల్‌బ్రెత్ గవర్నరుతో ఇలా చెప్పారు: "నేనిమధ్య అమెరికా వెళ్ళినప్పుడు మద్రాసు, కలకత్తా, బొంబాయిలకు వెళ్ళనున్నానని ప్రెసిడెంటు కెనెడికి చెప్పాను. తూర్పాగ్రాల గవర్నర్లకు తన వ్యక్తిక శుభాకాంక్షలను తెలుపవలసిందని శ్రీ కెనెడి నాకు చెప్పారు."

కాన్సుల్ జనరల్ రొబర్టు ఎమ్. కార్‌ను వెంటబెట్టుకొని వచ్చిన రాయబారి గాల్‌బ్రెత్ గవర్నరుతో శ్రీ శ్రీప్రకాశతో ముచ్చటించారు. అర్థికాభివృద్ధి విషయాలను గురించి ఇరువురు సంభాషించుకొన్నారు. గవర్నరు కోడలు శ్రీమతి కామినీదేవి కూడా వారితో ఉన్నది.

సంభాషణానంతరము రాయబారి గాల్‌బ్రెత్ తన గ్రంథం "ది లిబరల్ అవర్" అనేదాన్ని గవర్నరుకు బహూకరించారు. "రాయబారి కావలసిన డబ్బు సంపాదనకు ప్రవాసివ్యాసాల సంపుటి ఇది" అని శ్రీ గాల్‌బ్రెత్ ఛలోక్తిగాఅన్నారు

వార్సా ఒడంబడిక దేశాల సమావేశం

జర్మన్ శాంతిఒడంబడికను కుదుర్చుకొనుటకు అన్ని చర్యలు తీసుకోవాలని నిర్ణయం

మాస్కో, ఆగస్టు 6

వార్సాఒడంబడిక దేశాలగుకమ్యూనిస్టు దేశాల నాయకులు జర్మన్ శాంతి ఒడంబడికను కుదుర్చుకొనుటకు అవసరమగు విషయాలను చర్చ